ఆంధ్రవిద్యార్థుల సమైక్య పరిస్థితి 3-వ పేజీ

ఆంధ్రపత్రిక.

ఢిల్లీ చర్చల్లో తిరిగి ప్రతిష్టంభన --1-వ పేజీ

316693

The Andhra Patrika, Madras.} Regd No. 1118. Vol. 33 SATURDAY 26th October 1946 No. 174 వెల ఒకఅణా {Founder: K.Nageswara Rao.

ఢిల్లీ చర్చలలో తిరిగి తీవ్ర ప్రతిష్టంభన

శాఖల పునర్విభజన, సమష్టిబాధ్యత వీటిపై కాంగ్రెస్, లీగ్ భేదాభిప్రాయాలు

లీగ్ సహకరించకుంటే కాంగ్రెస్ సభ్యుల రాజీనామా?

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేస్కర్ సూచన



న్యూఢిల్లీ, అక్టోబరు 24: కేంద్ర జాతీయప్రభుత్వం ఏర్పడి ఏడువారాలు గడచిపోయినవి. ఎనిమిదవవారం జరుగుతున్నది. సక్రమంగా పరిపాలనా వ్యవహారాలను నడుపుచున్న ఈ ప్రభుత్వంలో వైస్రాయి లార్డు వేవెల్ ముస్లింలీగుసభ్యులను తెచ్చిపెట్టాడు. వివిధ శాఖల పునర్విభజనలోనూ, సమష్టిబాధ్యత విషయంలోనూ పెద్ద చిక్కే ఏర్పడింది. కొత్తగా చేరుతున్న ఐదుగురు ముస్లిలీగుసభ్యులు మిగతా తొమ్మిదిమందితో సహకారం చూపుతారనే నమ్మకం, హామీ లేకపోయినట్లయితే, కాంగ్రెస్ సభ్యులు తమ పదవులకు రాజీనామా ఇవ్వవచ్చునని అఖిలభారత కాంగ్రెస్‌కమిటీ ప్రధాన కార్యదర్శి డా॥ కేస్కారుగారు సూచిస్తున్నారు.

ఈ క్లిష్టసమస్యపై నెహ్రూ వైస్రాయితో సంప్రతించారు. వీరిద్దరిమధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు నడుస్తున్నవి.

నవకాళీ సంక్షోభము

తాత్కాలిక ప్రభుత్వము చేయగ్గలిగింది అంతా చేస్తుంది

గాంధీమహాత్ముని అభయవచనం

న్యూఢిల్లీ, అక్టోబరు 24: సాయంకాలము యథాప్రకారము జరిగే మహాత్మా గాంధి ప్రార్థనసభకు ఢిల్లీలో ఉంటూ ఉన్న బెంగాలీలు అసంఖ్యాకులు పెద్ద ఊరేగింపుతో "బెంగాలీహిందువులు చిత్రవధ అయిపోకుండా రక్షించవలసింది" "బెంగాలుగవర్నరును వెళ్లగొట్టవలసింది" "సుహర్వర్దిమంత్రిత్వాన్ని తొలగించవలెను" "లేవతీసుకొనిపోయిన స్త్రీలను కాపాడవలసింది" అనే నినాదాలతోనూ ఆ నినాదాలను అక్షరాలతో వ్రాసిన తోరణాలతోనూ వచ్చివారు. తాత్కాలిక ప్రభుత్వమువారు బెంగాలు విషయములో శ్రద్ధవహించవలెనుఅని చెప్పుచు తూట్లు పడిపోయేట్లుగా మహాజనము కేకలు వేయసాగినారు. అప్పుడు గాంధీమహాత్ముడు వేదికమీదికి వచ్చినాడు. వారిని గలభా చేయకుండా శాంతముగా ఉండవలసిందని గాంధీజీ చెప్పినాడు. "ఈసమయములో నే కాంగ్రెసు వర్కింగ్ కమిటివారు తూర్పు బెంగాలు విషయము చర్చిస్తున్నారు. నేను బెంగాలువెళ్లి చూడవలెను అనుకొంటున్నాను. రేపే వెళ్లవలెననుకొన్నాను. అయితే ఇప్పుడు అక్కడే నన్ను రావద్దని వర్తమానము చేసినారు. తూర్పుబెంగాలు సంక్షోభానికి హృదయాలు ద్రవించనివారు ఎవరున్నారు లేరు," అని మహాత్మా గాంధి చెప్పినాడు.

"అందరున్నూ భగవంతుణ్ణి నమ్మండి. అరచి కేకలువేసి ప్రయోజనము లేదు. కార్యశూరులు కావలెను. అందుకు ఇదే సమయము. చంపదలచినా చంపించుకోదలచినా కేకలు వేయడము కన్నా ఆపనికి ఉపక్రమించడానికి ఇదే అదను.

నేను చంపమని చెప్పను. నేను చచ్చిపొమ్మని చెపుతాను. నా మాటకు నేను అయితే చచ్చేపోతాను. నవకాళీ సంక్షోభానికి నెహ్రూపండితుడు, సర్దార్ పటేలు మొదలయినవారు మహావ్యాకుల పడిపోయి ఉన్నారు. జవాహరు పండితుడు అమితముగాపనిచేస్తున్నాడు. కిందటి రాత్రి రెండుగంటలవరకున్నూ నిద్రపోయి ఎరగడు. తాత్కాలిక జాతీయప్రభుత్వమువారు తూర్పు బెంగాలు సంక్షోభము విషయములో చేయకలిగినదంతా చేస్తారు. ఆ సంక్షోభాన్ని అశేషందుకు వారువారి ప్రాణాలను త్యజించదలచు కొన్నారు. అందుకోసము ప్రాణత్యాగము చేసే విషయములో ఏ ఒక్కరున్నూ వెనకకు తీయరు.

హరిజనవాడలోని గాంధిజీబసలో కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం ఇవ్వాళ చాలాసేపు జరిగింది. మొత్తంమీద పరిస్థితి "క్లిష్టంగానే"వున్నదని ఈ సమావేశానంతరం డా॥ కెస్కార్‌గారు పత్రికా విలేఖరులతో అన్నాడు. కేంద్రప్రభుత్వం లీగ్ చేరడంవల్ల కాంగ్రెసు లీగుల భేదాభిప్రాయాలు తిరిగి ప్రతిష్టంభనకుదారతీసినవనే చెప్పవచ్చు.

వివిధ శాఖల పునర్విభజన నేడు పరిరించవలసిన విషయ సమస్యలలో ఒకటి. తూర్పు బెంగాలు దుస్థితి మరొకసమస్య. ప్రభుత్వబాధ్యతలను నిర్వహించడంలో లీగు ప్రతినిధులు సహకారం చూపుతారా, చూపరాఅనే విషయమై సంతృప్తికరమైనసమాధానం రానిపక్షంతో కాంగ్రెసు ప్రతినిధులు రాజీనామా ఇవ్వడం జరుగుతుందాఅని ప్రశ్నించగా డా॥ కేస్కారుగారు "ఇవ్వవచ్చు" అని బదులు చెప్పారు.

కాంగ్రెస్ కార్యకర్తల సంఘం 25-వ తేదీన ఆఖరు సమావేశంజరిపి ఈ విషయసమస్యపై తుదినిర్ణయానికి వస్తుందనికూడా, కెస్కార్‌గారు తెలియజేస్తున్నారు.

కేంద్ర ప్రభుత్వంలో లీగ్ చేరడంవల్ల ఏర్పడిన మూడు ప్రధాన సమస్యలు ఇవి: (1) కాంగ్రెస్, లీగు ప్రతినిధులు పరస్పర సహకారంతో, సమిష్టి బాధ్యతతో పని చేయడం. (2) బెంగాలు, బొంబై, తదితర ప్రాంతాలలో చెలరేగుతున్న హిందూ ముస్లిం కలహాలను, వైషమ్యాన్ని అణచివేయడానికి సహకారంతో పనిచేస్తామని లీగు హామీఇవ్వడం. (3) అహత్యత్రయ

(2 వ పేజీ చూడుడు)

రాజ్యాంగ పరిషత్తుకు సిక్కుసభ్యుల ఎన్నిక

నవంబరు 6-వ తేదీన

లాహోరు, అక్టోబరు 23: రాజ్యాంగ పరిషత్తుకు సిక్కు ప్రతినిధులను పంజాబు శాసనసభలోని సిక్కు సభ్యులు నవంబరు 6-వ తేదీన ఎన్నుకోవలసి వుంటుందని ప్రకటించింది.

పత్రికా విలేఖరులతో 26-న నెహ్రూ గోష్ఠి?

న్యూఢిల్లీ, అక్టోబరు 24: అక్టోబరు 26-వ తేదీ శనివారం నాడు పండిట్ నెహ్రూ పత్రికా ప్రతినిధులసభను జరుపబోతున్నట్లు తెలుస్తున్నది. పరిహద్దు రాష్ట్ర పర్యటనానుభవాన్ని విలేఖరులకు నెహ్రూ తెలియజేస్తారు. అమెరికా, భారతదేశ రాయబారుల నియామక విషయాన్ని గురించి కూడా ఒక ప్రకటన చేస్తాడు.

నవకాళీ మాజీ యం. ఎల్. ఏ. అరెస్టు

చాందీపూర్, అక్టోబరు 23: నవకాళీ, తిప్పేరా జిల్లాల విషాద సంఘటనలను ఆయన ప్రసంగాలే ప్రోత్సహించినవని బక మాజీ యం. ఎల్. ఎను అరెస్టు చేశారు.

"నవకాళీ దురంతాలకు బెంగాల్ ప్రభుత్వంతో బాటు గవర్నర్ జనరల్ కూడా బాధ్యతవహించాలి"

అమెరికా భారతదేశాల అన్యోన్యసంబంధాలు

కార్యాలయములకు రాయబారహోదా ఇవ్వవలెనని పరస్పర నిర్ణయం

మద్రాసు, అక్టోబర్ 24: అమెరికా ప్రభుత్వం భారతదేశంలో తన రాయబారిగా ఎవరిని నియమించవలసినదీ నిర్ణయించి, రాయబారి భారతదేశం చేరుకునే వరకూ, ప్రస్తుతం భారతదేశంలో అమెరికన్ కమీషనరుగా ఉంటున్న జార్జి ఆర్. మెర్రెల్‌గారే మంత్రిహోదాలో అమెరికా రాయబార కార్యాలయ ప్రతినిధిగా వ్యవహరిస్తాడని మద్రాసులోనున్న అమెరికా సమాచారశాఖకు కేబుల్ అందింది. కేబుల్‌యొక్క పూర్తిపాఠం:

వాషింగ్టన్, అక్టోబరు 23: అమెరికా స్టేట్ డిపార్టుమెంటువారు ఈ ప్రకటన విడుదలచేశారు:

అమెరికా భారతదేశాలమధ్య పూర్వముకంటే ప్రత్యక్షమును, సన్నిహితమును అయిన అన్యోన్య సంబంధములను ఏర్పరచ గలందులకై, అమెరికా భారతదేశ ప్రభుత్వాలు న్యూఢిల్లీలోనూ వాషింగ్టన్‌లోనూ ఉన్న తమతమ కార్యాలయములను, హోదా పెంచి, రాయబారకార్యాలయములుగా మార్చవలెననీ, ఉభయులు ఒకరిదేశంలో ఒకరు రాయబారులను నియమించుకొన వలెననీ ఒప్పందం చేసుకోడమైనది.

1941 లో భారతదేశ ప్రభుత్వం ఒక ఏజెంటు జనరల్‌ను తన ప్రతినిధిగా వాషింగ్టన్లో నియమించింది. అమెరికా ప్రభుత్వం న్యూఢిల్లీలో ఒక కమీషనర్ను నియమించింది. ఈ ఏర్పాటువల్ల ఉభయదేశాల మధ్య పరస్పరమూ లాభకరమైన సంబంధము లేర్పడినవి. రెండు కార్యాలయములకును రాయబారహోదా ఇవ్వవలెనని అమెరికా భారతదేశ ప్రభుత్వములు ఇప్పుడు చేసుకున్న ఒప్పందమే దీనికి నిదర్శనం.

అమెరికా ప్రభుత్వం భారతదేశానికి ఎవరిని రాయబారిగా నియమించవలసిందీ నిర్ణయించి, అతడు భారతదేశం చేరుకునే వరకూ, ఇప్పుడు అక్కడ కమీషనరుగా ఉంటున్న జార్జి ఆర్. మెర్రెల్‌గారే మంత్రిహోదాలో అమెరికా రాయబార కార్యాలయానికి ప్రతినిధిగా వ్యవహరిస్తాడు."

తూర్పుబెంగాల్ సంఘటనలపై కాంగ్రెస్ కార్యవర్గ తీర్మానం

న్యూఢిల్లీ, అక్టోబరు 24: తూర్పు బెంగాలు దుర్మార్గములను తీవ్రముగా నిరసించుచు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీవారు ఘాటైన ఈ క్రింది దీర్ఘ తీర్మానము గావించిరి:

తూర్పు బంగాళములో జరుగుచున్న ఘోరకార్యములు తమకు కలిగించిన ఆవేదనమును, జుగుప్సను తగినట్లుగా వెలిబుచ్చుట ఈ సభవారికి కష్టమగుచున్నది. మతపర్వము, మధ్యయుగములనాటి రాక్షసత్వము తూర్పు బంగాళములో వెల్లివిరిసినట్లు పత్రికా ప్రకటనల మూలమున ప్రజానీకము గావించిన ప్రకటనలయూలమునను తెలియుచున్నది. సరసుడను ప్రతిమానవుడు ఈఆకార్యములకు లజ్జతో తలవంచుకొనవలసియున్నది; కోపింపదగియున్నది; ఈ దుర్మార్గములను అసహ్యించుకొనదగి యున్నది. సున్నీలు మున్నగు ఆయుధములను ధరించినవారు భారీయెత్తున ముందుగా నిర్ధారణ చేసికొని కలిసికట్టుగా పనిచేసి స్త్రీలను చెరచిరి, స్త్రీలను ఎత్తుకొనిపోయిరి. ఇండ్లను తగులబెట్టిరి, హత్యలుచేసిరి.

ఈఆకార్యములను గోరంతలు కొండంతలుగా వర్ణించిరని కొందరు నొక్కి చెప్పుచున్న విషయము ఈ సభవారికి తెలిసియున్నది. ఐనప్పటికి బెంగాల్ ప్రభుత్వమువారు గావించిన ప్రకటనలు, బెంగాల్ ప్రధాని గావించిన ప్రకటనలు భయానక పరిస్థితులను చిత్రించుచున్నవి. ఘోర కార్యములు, విషాదకరమగు కార్యములు విస్తారముగా జరిగినట్లు చెప్పుచున్నవి. పరిస్థితులు యెంత దుర్భరముగా నున్నవో తెలుపుటకు ఈ ప్రకటనలే చాలును. అత్యుక్తి లవసరమే లేదు.

గవర్నరు, గవర్నరు జనరల్ బాధ్యత

చాలా సంవత్సరములనుండి ముస్లిమ్ లీగువారు ద్వేషవిషమును పురికొల్పుచుండిరి. అంతఃకలహములను పురికొల్పుచుండిరి. దౌర్జన్యమునకు గడంగెదమని యిటీవలి మాసములలో బెదరించుచుండిరి. ఇప్పుడు జరిగిన రాక్షస కార్యములు ఈ విధానముయొక్క ప్రత్యక్ష ఫలిత మేగాని అన్యముకాదు. పంగరాష్ట్ర ప్రజలను యింత కొప్ప ఆపదకు లోనుగా నిచ్చినందుకు ప్రధాన బాధ్యత అరాష్ట్రీయ ప్రభుత్వముదై యున్నది. ఇట్టి విషయములలో తమకు ప్రత్యేకబాధ్యతలు కలవని చెప్పుచుండు వంగరాష్ట్ర గవర్నరుకును గవర్నరు జనరలుకునుగూడ ఈ విషయమున బాధ్యత కలదు. కలకత్తా చిత్రవధ విస్పష్టముగ హెచ్చరిక గావించియుండుట చేతను, తమకు రక్షణ కావలెనని, తమ ప్రాంతములో యిట్టి దుర్మార్గములు జరుగకుండా ముందు చర్యలు గైకొనవలెనని తూర్పుబంగాళా ప్రజలు ప్రభుత్వమువారికిన్ని, గవర్నరుకును విజ్ఞాపనలు పంపుకొని యుండుటచేతను వారి బాధ్యత మరింత హెచ్చుచున్నది. అట్టి పరిస్థితులలో అల్లరులను నివారించుటకు చర్యలు గైకొనబడకపోవుట మాత్రమేగాక, అల్లరులు ప్రారంభమైన తరువాతగూడ వానిని ఆపుటకును, నేరస్థులను పట్టివేయుటకును తగిన చర్యలు గైకొనకపోయినందుకు సభవారు ఆశ్చర్యమును, కోపమును వెలిబుచ్చకుండజాలరు. పైగా, బుద్ధిపూర్వకముగా చూచి చూడనట్లు ఊరకుండుట లేదా అసమర్థత లేక ఈరెంటిని కప్పిపుచ్చుటకు జరిగిన విషయములు గోరంతలు కొండంతలు చేయబడెనని చెప్పుచున్నారు. ఈ వాదమెన్నటికి నిలువజాలదు.

ప్రతీకారంగా దౌర్జన్యం చేయరాదు

ఇట్టిసమయమున తమ భావములను మాటలలో తగినట్లు వెల్లడించుట యెంత కష్టమో ఈ సభవారు సంపూర్ణముగా గ్రహించియున్నారు. ఐనప్పటికి తూర్పు బంగాళములో నష్టకష్టముల పాలైనవారి యెడల సభవారు యిందుమూలమున హృదయపూర్వకమగు సానుభూతి వెల్లడించుచున్నారు. ఇంతేగాక తూర్పుబంగాళ వాసులును, యితర ప్రదేశములలో నివసించువారును ఈ దుర్మార్గములను తీవ్రముగా నిరసించుటమాత్రమేగాక యెచ్చట జరిగినప్పటికి అరాజకమునుండి, రాక్షసత్వమునుండి నిరపరాధులవారిని రక్షించుటకు తగిన చర్యలు గైకొనవలెనని ఈ సభవారు విజ్ఞప్తి గావించుచున్నారు. ఐనప్పటికి, ఒకమతమున జెందినవారు చేయు దుండగములకు ప్రతీకారముగా మరియొక మతమునకు జెందినవారు దౌర్జన్యయుతమగు చర్యలకు గడంగరాదని సభవారు హెచ్చరిక గావింపవలసియున్నది. జాతీయ తత్వము, సంకుచిత మతతత్వము అటో ఇటో తేలవలసిన ఆఖరు పోరాటములో తలుర్కొనియున్నవి. బెంగాల్ అల్లరులు ఒక విధమైన రాజకీయ విధ్వంసక విధానములో నంతర్భాగములై యున్నవి. భారత జాతీయతను నాశముచేయుట, భారతదేశము ప్రజాస్వతంత్ర స్వాతంత్ర్యము నైపుకు వుత్తేజమింపకుండ చేయుటయే ఈ విధ్వంసక విధానముయొక్క ఉద్దేశ్యము. ఈ కారణముచేత మతతత్వమును జాతీయతత్వముతో ప్రతిఘటింపవలెను గాని, ప్రతీకారరూపమగు మతతత్వముతో ప్రతిఘటింపరాదను హెచ్చరికకు ఈ సభవారు అత్యంతప్రాముఖ్యమొసంగుచున్నారు. మతతత్వమును మతతత్వముతో ప్రతిఘటించిన యెడల విదేశీయ పరిపాలనము యథాపూర్వముగా సాగుచుండును. భారతమహాసభాధ్యక్షుడుగా నెన్నుకొనబడిన ఆచార్య కృపాలనీగారు యిప్పుడు నవకాళీలో నున్నారు. బెంగాలులో అల్లరులు జరుగుచున్న యితర ప్రాంతములు

(2 వ పేజీ చూడుడు)

కొండజాతి ప్రాంతాలు ఆఫ్ఘనిస్తాన్‌లో కలుస్తవా?

నెహ్రూపర్యటనవిశేషాలు: ఢిల్లీవర్గాలభావన

(ఆంధ్రపత్రిక విలేఖరి)

న్యూఢిల్లీ, అక్టో 23: ఆఫ్ఘనిస్థాన్ భారతదేశంతో కొత్త సరిహద్దును ఏర్పాటు చేసుకుంటుందా? ఇండస్ నది వరకూ ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దు విస్తరిస్తుందా? ఈ రెండు ముఖ్యమైన ప్రశ్నలను గురించీ ఇక్కడ పెద్దలు చర్చించుకుంటున్నట్లు తెలుస్తున్నది.

సరిహద్దురాష్ట్ర కొండప్రాంతాలలో పర్యటనం ద్వారా పండిట్ నెహ్రూ ఆయా కొండజాతులలో మూడురకాల భావాలు వున్నవని గ్రహించినట్లు తెలుస్తున్నది.

భారతదేశం స్వాతంత్ర్యాన్ని స్థాపించుకోగానే, తమను ఆఫ్ఘనిస్థాన్‌లో కలిపివేయాలని కొంతమంది కొండజాతివాళ్ల అభిప్రాయం. "మేము ఆఫ్ఘన్ పఠానులము. ఆఫ్ఘన్ ప్రజలతో మాకు మతసంబంధమైన, రక్తసంబంధమైన సన్నిహితత్వం వున్నది. రెండవ ఆఫ్ఘన్ యుద్ధంలో మేము ఆఫ్ఘనిస్థానం తరపున పోరాడివున్నాము. బ్రిటిష్ప్రభుత్వం మాకు ఇస్తున్న అలవెన్సులు కేవలం మాకు కట్టవలసిన కప్పాలే. భారతదేశంనుంచి వైదొలగిపోయే పక్షాన మమ్ములను తిరిగి మా దేశంలో కలిపివేస్తామని బ్రిటిషువారు ఒక ఒప్పందం ద్వారా మాటఇచ్చివున్నారు." మాలిక్ తెగలలో సంప్రతిస్తున్నట్టు కొంతమంది నెహ్రూ ప్రభృతులతో పైవిధంగా అన్నట్లు తెలియవస్తున్నది.

కొండజాతి ప్రాంతాలలోవున్న ఆఫ్ఘన్ తెగవారికి స్వతంత్ర ప్రతిపత్తి అవసరమని మరికొందరు కొండజాతివారి వాదన. తమను బ్రిటిషు ఇండియాతో చేర్చకూడదని వీరి అభిమతం. "కాంగ్రెస్‌తోగాని, ముస్లింలీగుతోగాని మాకేవిధమైన సంబంధమూలేదు మాకు కావలసింది మా స్వాతంత్ర్యం," అని వీరంటున్నారు. ఇకపోతే, మూడవవర్గంవారు ముస్లింలీగును బలపరుస్తున్నారు. భారతదేశంలోని ముస్లిములను హింసించినట్లయితే తాము పరసాధించవలసినవస్తుందని ఒక మాలిక్ ప్రతినిధి హెచ్చరిక చేసినట్లు తెలియవచ్చింది.

కొండజాతివారి వైఖరి ఈ విధంగా వున్నది. మొత్తంమీద కాంగ్రెస్ ఇప్పటి వరకూ ఈ కొండజాతి ప్రాంతాలలోకి చొచ్చుకుపోలేకపోయింది.

కొండజాతులవారికి ఇండియా ప్రభుత్వం ఇచ్చే అలవెన్సుల పద్ధతికూడా ఇటీవల బయటపడింది. సంవత్సరం మొత్తంమీద రెండు దఫాలగా వీరికి అలవెన్సు ఇస్తారు. ఇది మనిషి ఒకడికి సాలీనా రెండు రూపాయల చొప్పున ముడుతుంది. ఆఫ్రిడీ జాతిలో మూడులక్షలమంది పురుషులు ఉన్నట్లూ, మూడులక్షల 15 వేల రూపాయలను వీరికి సంవత్సరం మొత్తంమీద ఆరువేలలలో పంచిపెట్టేటట్లూ తెలుస్తున్నది. ఏప్రిల్, మే, అక్టోబరు నెలలలో ఈడబ్బు వారికి అధికార్లు ఇస్తుంటారు.

కొండజాతి ఏజెంట్లకు సరిగా డబ్బుఇస్తున్నరోజునే నెహ్రూ ఈమధ్య పెషావర్ చేరడం సంభవించింది. ఈ సంభావనలు కొంతమందికి నెలకు రూపాయిచొప్పున కూడా ముట్టవు. 1915 వరకు రు 4322 లను 4903 మందికి ఇచ్చేవారు. 1915 లో దాన్ని మనిషికి రూపాయిరచ్చేటట్లు పెంచారు. కొంతమందికి 'లంగీ' లనే పేరుతో బహుస్వల్ప మొత్తాలను సైతం ఇస్తుంటారు. మాలిక్ తెగలలో కొందరు 'పస్న

(2 వ పేజీ చూడుడు)

'భారతదేశంలో ప్రజాస్వామ్య సూత్రాలను అమలుపరచాము'

బ్రిటిష్ ప్రధాని అట్లీగారి అభిభాషణ

బ్రైటన్, అక్టోబరు 24: బ్రిటిష్ ప్రధాని అట్లీగారు బ్రైటను నగరమందు కార్మిక మహాసభ వార్షిక సమావేశములో ఉపన్యసిస్తూ యీలా చెప్పారు:

భారతదేశములోను సింహళములోను, ట్రాన్సజోర్డానులోను ఇతర సంస్థానములలోను ప్రజాస్వామ్య సూత్రములను అక్షరాలపరచినాము బ్రిటిష్ గవర్నమెంటు అవలంబించిన యీ వైఖరిని ప్రపంచం యావత్తు అమోదించినది. కాని ఏ ప్రాంతములోని ప్రజలకు యీ విషయములు వివరించకుండా ఆదటి ప్రభుత్వాధికారులు నిరోధించుచున్నారో ఆ ప్రాంతవాసులు సూత్రము బ్రిటిష్ న్యాయాధికారణి ఇంకా మెచ్చుకొనలేకుండా ఉన్నారు. ఇంగ్లాండులో కూడా కొందరు బ్రిటిష్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తు ఇంకా గొంతెత్తి అరచుచునే యున్నారు. ప్రజాస్వామ్య సూత్రములను అమలుపరచవలెనని ఇంగ్లాండు కోరింది. ఆ ప్రకారంగానే అమలుపరచుచున్నది.

సరిహద్దుగాంధి ఆరోగ్యాభివృద్ధి

పెషావరు, అక్టోబరు 23: ఇటీవల హుల్కాండుగద్ద రాష్ట్రగాంధి ఖాన్ అబ్దుల్ గఫూరు ఖాన్‌గారికి దెబ్బలుతగిలెను. ఇప్పుడు వారికి క్రమంగ స్వస్థత ఏర్పడుచున్నది. చెయ్యి యింకా నొప్పిగానేయున్నది. కాని జ్వరం ఏమీ లేదు.

తూర్పుబెంగాల్ కల్లోలానికి అధికారులే కారకులు

కృపాలనీ వెంట సంచారంచేసివచ్చిన పత్రికావిలేఖరి కథనం

కలకత్తా, అక్టోబరు 23: బెంగాలు రాష్ట్రీయప్రెస్ అన్వయిజరీ కమిటి ప్రతినిధి ఆచార్యకృపలాని మొదలయిన నాయకులతో నవకాళీ తిప్పేర జిల్లాలలో సంచారముచేసి వచ్చిన ఆయన ఈ విధముగా సంక్షోభస్థితిగతులనుగురించి తెలియచేస్తున్నాడు.

మేము విమానములో ఫెనిగ్రామము పోయి ఆ ప్రాంతాలలో సంచారముచేస్తూ ఉన్న బెంగాలు గవర్నరును కలుసుకోవలెనుకొన్నాము. ఫెనిగ్రామపు విమానాశ్రయములో దిగడానికి వీలులేదనీ అది మరమ్మతులలో ఉందనీ చెప్పినారు. కొమిల్లలో గవర్నరును కలుసుకోవచ్చును అన్నారు. మేము కొమిల్ల సాయంత్రము చేరేసరికి గవర్నరున్నూ ప్రధాన మంత్రిన్నీ విమానములో అక్కడనుంచి బయలుదేరి వెళ్లిపోయి ఫెనిగ్రామము చేరినారనీ అక్కడనుంచి బయలుదేరివారు. ఉభయులున్నూ చిట్టగాంగ్ వెళ్లిపోయినారనీన్నీ తెలిసింది. అప్పుడే మేమున్నూ చిట్టగాంగ్ వెళ్లవలెననుకొన్నాము. టెలిఫోనులో ఈ విషయము మాట్లాడగా గవర్నరును చూడడానికి మరునాడు ఉదయము ఏర్పాటుచేసినారు. ఆ రాత్రి కొమిల్లలో గడిపినాము. అనధికారులున్నూ అధికారులున్నూ జాయంటుగా సంచారముచేసి స్థితిగతులను తెలుసుకోవలెననుకొన్న పక్షకము ఈవిధముగా భ్రష్టము

(2 వ పేజీ చూడుడు)

ప్రకటన

పశ్చిమ గోదావరిజిల్లా కోర్టులో
E. P. 41/44 in O. S. 45/40 of
Ellore Sub-Court.

టాళీ వాది:—తాండ్ర కృష్ణయ్య.
ప్రతివాదులు:—1. కోటగిరి లింగయ్య, 2. సుబ్బయ్య, 3. సీతారామయ్య, 4. యీశమ్మ, 5. రాయుడయ్య, 6. యీ పాపారావు మైనర్ గారి 5 ప్రతివాది, 7. యీ లక్ష్మయ్య, 8. గోపాలరావు, 9. సిద్దెయ్య, మైనర్ గారి 1 ప్రతివాది, 10. కోటగిరి జానకిరావు మైనర్ గారి K. V. Subba Rao Garu, B. A., B. L., Advocate, Ellore.

ఈ నెంబరులో ప్రతివాదుల తాలూకు యీ దిగువ స్థితాస్తి 28-10-46 తేదీ పశ్చిమగోదావరిజిల్లా కోర్టు వారికి 11 గంటల లగాయతు వేలం వేయబడును.

ఆస్తి వివరం

పశ్చిమ గోదావరి జిల్లా చింతలపూడి తాలూకా చింతలపూడి సబ్ డి॥ లో చేర్చిన సీతానగరం మొఖాసా గ్రామంలో గ్రామ మొత్తంలో ప్రతివాదులస్వాధీనమాక్కుళ్ళు క్రమములలోగల 8-వ వంతు వుత్తరవాటాలో 1 ప్రతికి హద్దులు:

తూర్పు:—దన్నపనేని కాయన్నగారు, పెంకటనర్సయ్యగార్లకున్ను యున్న జాయింటు వూరచెర్వుకట్ట.

దక్షిణం:—దన్నపనేని పాపయ్యగారి తాలూకు యీ మొఖాసాలోని వాటాభూమి.

పడమర:—చింతలపల్లి పొలిమేర కొంతయున్ను, గొన్నేపల్లి మొఖాసా పొలిమేర కొంతయున్ను.

ఉత్తరం:—నైజాంయిలాకా పొలిమేర. ఈమధ్య పల్లం సుమారు య 32-0 లు. మెర్క్కు జరీబులు సహా య 200-0 లు. ఇందులోవుండే చెరువులు, మోటబావులు, ఫలవృక్షములు, ఆరణ్యం సహా.

2. ప్రతి మెర్క జరీబుతోటకు హద్దులు తూర్పు-జలసూత్రం ముత్తయ్యగారి ఈవాం. దక్షిణం-దన్నపనేని పాపయ్యగారి భూమి. పడమర-దన్నపనేని గురవయ్యగారి భూమి ఉత్తరం-ఊరచెర్వు అలుగువాగు. యీ హద్దుల మధ్య సుమారు య 8-0 లున్నయిందులో వుండే రాయికట్టడం మోట బావిన్ని.

3. ప్రతి మెర్క భూమికి హద్దులు: తూర్పు-దన్నపనేని సీతయ్యగారు వగైరాల భూమి. దక్షిణం-దన్నపనేని గురవయ్యగారి భూమి. పడమర-జలసూత్రం ముత్తయ్యగారి యీవాం. ఉత్తరం - ఊరచెరువు అలుగువాగు. ఈమధ్య సుమారు య 6-0 లున్నయిందులో వుండే రాయికట్టడం మోట బావిన్ని.

4. ప్రతి. ఊరచెరువు పారుబడిని వున్న పల్లంభూమికి హద్దులు: తూర్పు-జమీందారుగారి ఈ మొఖాసా వాటాభూమి. దక్షిణం-దన్నపనేని సీతయ్యగారి భూమి కొంతయున్ను, 8-వ ప్రతి భూమి కొంతయున్ను. పడమర-దన్నపనేని కాయన్నగారి భూమి. ఉత్తరం-నైజాంయిలాకా పొలిమేర. ఈ మధ్య సుమారు య 4-0 లు భూమిన్ని సదరు య 4-0 లు భూమికి నీరుపారుదల నిమిత్తం ఏర్పడియున్న ఊరచెర్వులో ప్రతివాదులకు వుండుకున్న జాయింటు 8 వ వంతు చెరువు నీటి హక్కున్ను. జామలా, మెర్క, పల్లం, జరీబులు సహా 1 to 4 ప్రతుల మొత్తం య 250-0 లున్ను.

5. ప్రతి. జలసూత్రం ముత్తయ్యగారి తాలూకు కోటగిరి లక్ష్మయ్యగారివల్ల క్రయం పొందబడి ప్రతివారుల స్వాధీనంలోయున్న సీతానగరం గ్రామంలోని యీవాం మెర్క భూమికి హద్దులు: తూర్పు-ఈ నెంబరులో జలసూత్రం ముత్తయ్యగారిభూమి. దక్షిణం-డిటో. పడమర-దన్నపనేని పాపయ్యగారి భూమి కొంతయున్ను. ప్రతివాదులుతాలూకు 2 ప్రతి భూమి కొంతయున్ను. ఉత్తరం-ఊరచెర్వు అలుగువాగు. ఈ హద్దులమధ్య సుమారు య 1-50 ట్ల భూమిన్ని యిందులో వుండే గిలి 16½ చుట్టూ రెండుగజాల వసారాలుగల పెంకటిలోగిలిన్ని సదరు యిటికాలూకు తల్పులు ద్వారబంధములు కిటికీలు వైకప్పు వగైరాలున్ను యీ భూమిలోవుండే యావత్తు ఫలవృక్షములున్ను.

Encumbrance certificate obtained from 1-1-1932 to 28-8-44.

Encumbrance nil.

	D. Hr's. Value.	A min's Value.	Income.
1.	Rs. 3,000/-	6,500/-	500/-
2.	800/-	1,500/-	200/-
3.	600/-	1,200/-	150/-
4.	400/-	800/-	100/-
5.	500/-	2,000/-	No income No Tax

Tax payable on 1 to 4 items is ½ of Rs. 169-4-8 Rs. 21-2-7.

C. SITARAMIAH, B.A., B.L.,
Counsel for D Hr's

ఈ బ్బ సము

"చిత్రకోట్ అనహా రిలీమింగ బాటీ." దబ్బసమును బట్టి మోతాదుతో వాడుకోవలెను. తాబుబు ఇంగ్లీషులో వ్రాయబడు. Manager. MAHATMA NAGA BABA, Ayurved Ashram. P. O. CHITRAKOT. U.P

గంటల పంచాంగం

వ్యయ సం॥ కార్తిక శు॥ ప్రథమ 1946 సం॥ అక్టో 26 శనివారం

శు॥ ప్రథమ ఉ 6-36 వరా 24-0 వర్జ్యం ప 10-59 ల 12 45కు.

శు॥ ద్వితీయ అక్టో 27 ఆదివారం

శు॥ ద్వితీయ ప 8 40 వరా ఉ 7-19 వర్జ్యం ప 11-48 ల 1-36 కు.

ఆంధ్రపత్రిక

వ్యయ సం॥ కార్తిక శు॥ ప్రథమ

శనివారము

ఐక్యజాతుల సమితి

అమెరికాఅధ్యక్షుడుట్రూమన్, బ్రిటన్ ప్రధాని అట్లీ, మా జీ ప్రధాని చర్చిల్ ప్రపంచరాజ్యముల నెదుర్కొనుచున్న సమస్యల గురించి ఈవారము ప్రసంగించిరి. ప్రపంచరాజ్య సమితి సమావేశమును ప్రారంభించుచు అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ అగ్రరాజ్యముల ప్రత్యేక బాధ్యతల వివరించిరి. మిత్రరాజ్యముల మధ్య విభేదములు ఏర్పడినవని తెల్పుచూ, వివిధసమస్యల ఐక్యజాతులసమితి ప్రణాళికను అనుసరించి పరిష్కరించుటలో ఈ విభేదములు అడ్డురావని తాను ఆశించుచున్నామని ట్రూమన్ ప్రకటించెను. ఆర్థిక సాంఘికవిధానములందలి భేదములను శాంతి స్థాపన కార్యమునకు అడ్డురానివ్వరాదని హెచ్చరించిరి.

రష్యా విదేశాంగ మంత్రి మాలటాఫ్ ట్రూమన్ ప్రకటనమును హర్షించెను. నేడు అవసరమైనది క్రియలు కాని "మధురమైన వాక్కులు" కావని చెప్పి అమెరికా అధ్యక్షుని ప్రసంగము తమకు ఆశాభంగమును కలిగించెనని భారతరాయబార వర్గ ప్రతినిధి శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ప్రకటించెను.

కామన్సు సభలో విదేశాంగ వ్యవహారముల చర్చ సందర్భమున బ్రిటిష్ ప్రధాని అట్లీ అగ్రరాజ్యముల బాధ్యతలు, విధుల గురించి మాట్లాడుచూ వీటిలో అధికారము దుర్వినియోగ మగుచున్నదనియు, అట్టి దుర్వినియోగమును అరికట్టవలసి యున్నదనియు హెచ్చరించిరి. అట్లీ అభిప్రాయముతో తా నేకీభవించుచుంటినని మాజీప్రధాని చర్చిల్ ప్రకటించెను. ఈ ప్రసంగములు సోవియట్ విదేశాంగ మంత్రికి సమ్మతముగ నుండవు.

భద్రతాసంఘమున రష్యా వినియోగించినంతగ, మరే ఇతర అగ్రరాజ్యము కూడ వీటో అధికారమును వినియోగించి యుండలేదు. అది దుర్వినియోగమని అట్లీ విమర్శించెను. మాజీప్రధాని చర్చిల్ తెలిపినట్లు అట్టి వీటో అధికారమే లేకున్న రష్యా ప్రపంచరాజ్య సమితియందు చేరకనే యుండి యుండవచ్చును. రష్యాలేని ఐక్యరాజ్యసమితి నిరుపయోగమని నానాజాతి సమితి ఋజువుచేసెను. సోవియట్ విధానము, పద్ధతి అంగీకారముకాని రాజ్యములు కూడా ఈ విషయమును అంగీకరించెను.

కాని ఏ విషయమునను కూడా ఇంతవరకు అగ్రరాజ్య పంచకము ఏకాభిప్రాయమునకు రాలేకుండెను. వీరిలో ఐక్యత ఏర్పడినగాని ఐక్యరాజ్యసమితి సార్థకము కాజాలదు. భిన్నమైనట్టి రాజకీయ విధానమువల్ల ఐక్యరాజ్యసమితియందు రెండు భిన్నవర్గము లేర్పడిన ప్రపంచ నిలయము తప్పదని అమెరికను అధ్యక్షుడు సూచించెనే గాని, అట్టి స్థితిని నివారించుటకుమార్గమును చూపలేకుండెను.

బ్రిటన్, అమెరికా, రష్యాల విభేదములకు ట్రూమన్, అట్లీ సూచించిన రాజకీయవిధానములు కావు. సోవియట్ రాజ్యాంగ విధానము ఆర్థిక సాంఘిక విషయముల ననుసరించే నిర్ణయమైనది. అదేవిధముగ బ్రిటన్, అమెరికాల రాజ్యాంగ విధానములు, స్వాతంత్ర్యము, ప్రజా స్వామ్యము, విషయములలో తమకు,అమెరికాకు సంపూర్ణమైన అంగీకారమున్నదనియు, అయినను ఆర్థిక వ్యవహారములలో తీవ్ర అభిప్రాయభేదములు కలవనియు, కాని ప్రపంచ ఆర్థిక సమస్యల పరిష్కారములో బ్రిటన్, అమెరికాలు కలసి పనిచేయ గలవని తాము ఆశించుచున్నామని అట్లీ ప్రకటించెను. ఆర్థిక విషయములలో సోవియట్ విధానమును తామంగీకరించుచున్నామనియు, కాని వ్యక్తి స్వాతంత్ర్యము,ప్రజా స్వామ్యము విషయమున సోవియట్ విధానమును తాము అంగీకరింప లేమని కూడా అట్లీ విస్పష్టము చేసిరి.

దేశీయ వ్యవహారములలో వలెనే ప్రపంచవ్యవహారములందునూ, రాజకీయ, ఆర్థికవిధానములు పరస్పరాశ్రితములు. దేశ ఆర్థికవ్యవస్థ, విధానముల ననుసరించే పాలకయంత్ర మేర్పడును. రాజకీయ విధానమును అందుకు తగినట్లే యుండును. ఆర్థికప్రయోజనముల సాధించుటకు రాజకీయాధికారము ఒక సాధన మాత్రమే. కనుక ఆర్థిక సాంఘిక విధానములందు ఏకాభిప్రాయము కుదిరిన గాని రాజకీయములందు అగ్రరాజ్యఐక్యత సాధ్యముగాదు. ప్రపంచరాజ్యము లన్నియు ధనస్వామికమైనను రష్యా కమ్యూనిస్టుగనుండగలదను స్టాలిన్ సిద్ధాంతమింకను ఋజువుకావలసియున్నది. రష్యా ద్వితీయసంగ్రామమున ప్రవేశింపవలసిన అగత్యమే మి వచ్చినది? వెనుకస్పెయిన్‌లోనూ, ఇప్పుడు చైనాలోనూ, తూర్పు యూరప్‌లోనూ ప్రత్యక్షముగ జోక్యము కలిగించుకొనవలసిన అవసరమేమి? ఇరుగు పొరుగు రాజ్యములు సోవియట్ అభిమానము కలవిగ నుండవలెననుటలో ఆంతర్యమేమి?

ఇటీవల బ్రిటిష్ పత్రికావిలేఖరికి ధనస్వామిక ప్రభుత్వముల మధ్య కమ్యూనిస్టు రాజ్యమొక్కటి యుండుట సాధ్యమని స్టాలిన్ వక్కాణించి యుండెను. అట్టి విశ్వాసము వాస్తవముగ నుండిన సోవియట్ వైదేశిక విధానము వేరొక విధముగ నుండవలెను.

అమెరికా అధ్యక్షుడు గాని, బ్రిటిష్ ప్రధానిగాని అసలు సమస్యల పరిష్కరించుటకు ప్రయత్నింప లేదు. వాటిని రాజకీయములనుండి వేరుచేసి, వాటిని నిర్లక్ష్యము చేయుటవల్లనే నేటికి కూడ శాంతిస్థాపన సుకరము కాలేదు. ప్రజలకు సంబంధించిన ప్రధాన సమస్యల మయరు పరచుటకే రాజ్యాంగవేత్తలు ప్రయత్నించుచున్నారు. కొత్త సమస్యల సృష్టించుచున్నారు.

ఐక్యరాజ్యముల సమితి ఈ పర్యాయమైనను ముఖ్య సమస్యల గుర్తించి వాటి సత్వర పరిష్కారమునకు పూనుకొనునని విశ్వసించుచున్నాము.

తిరిగి ప్రతిష్టంభన

(1 వ పేజీ తరువాయి)

రాజ్యాంగ ప్రతిపాదనను నిరాకరిస్తూ జూలైలో చేసిన తీర్మానాన్ని ముస్లింలీగు ఉపసంహరించుకోవడం.

కాంగ్రెస్ కార్యవర్గ సమావేశానికి ప్రత్యేకాహ్వానంపై డాక్టర్ జాన్ మత్తాయ్, సర్దార్ బల్దేవ్ సింగ్, సి. హెచ్. భాభా, ఆసఫ్ అలీ గార్లు హాజరైనారు.

23 వ తేదీ సమావేశానంతరం ఓకప్రముఖ కార్యవర్గసభ్యుడు ఇలా అన్నాడు: "మేము చర్చించుచున్నది కేవలం శాఖల పంపకంకొరకు. అది సూత్రానికి సంబంధించింది. ఏ ఉద్దేశ్యంతో లీగ్ కేంద్ర ప్రభుత్వంలో ప్రవేశిస్తున్నదో విచారించాలి"

కేంద్రప్రభుత్వంలో కాంగ్రెస్ లీగ్ పక్షాలుకలసి పనిచేయలేకపోతే ప్రజలకేలాంటి మేలూ చేయటకు వీలుగాదని కాంగ్రెసువారు అభిప్రాయపడుతూవున్నారు.

కాంగ్రెస్ కార్యవర్గం తిరిగి నవంబరు 19, 20 తేదీలలో ఢిల్లీలో సమావేశమౌతుంది.

24 వ తేదీన కార్యవర్గ సమావేశం 4 గంటలు జరిగింది. తిరిగి 25 మధ్యాహ్నానికి వాయిదా వేయబడింది.

గాంధిజి 27 వ తేదీన తూర్పు బెంగాలు పర్యటనానికి ఇక్కడ్నుంచి బయలుదేరుతారని తెలుస్తున్నది.

జిన్నాగారు, లియాఖత్ అలీఖాన్‌ను వెంటబెట్టుకొని 23 వ తేదీ వైస్రాయిని చూచారు. ఈ సమావేశం 1 గంటసేపు జరిగింది.

గాంధిజీ ఖండన

నేటి (24-వ తేదీ) సాయంకాలం ప్రార్థనసభలో గాంధిజీ దేశంలో చెలరేగుతున్న మతకలహాలను ఖండించాడు. 1935 ఇండియా ప్రభుత్వ చట్టాన్ని అనుసరించి రాష్ట్ర శాంతిభద్రతలను కాపాడవలసిన బాధ్యత రాష్ట్రప్రభుత్వానిదేనని, కేంద్ర ప్రభుత్వం ఏ విధంగానూ జోక్యం కలగజేసుకోవానికి పిల్లేదనీకూడా ఘోషాత్ముడు అన్నాడు కేంద్రప్రభుత్వ ఉపాధ్యక్షుడు నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ గారలు (హోంశాఖామంత్రి) ఈ ప్రశ్నను పరిష్కరించడానికి రాత్రి పొద్దుపోయేవరకూ ఆలోచిస్తూనే వున్నారని గాంధిజీ సభికులకు తెలియజేశాడు.

బెంగాలీల ప్రదర్శన

ప్రార్థనసమావేశం ప్రారంభం గాకపూర్వం ఢిల్లీలోని బెంగాలీవారు కొందరు ఊరేగింపుగా బయలుదేరి, బెంగాలులోని ముస్లింలీగు ప్రభుత్వాన్ని ఖండిస్తూ హరిజనవాడకు వెళ్లారు. తూర్పుబెంగాలు హిందువులను రక్షించండి" "లీగు మంత్రివర్గం పోవాలి," "ఎత్తుకుపోయిన ఆడపిల్లలను కాపాడండి," "సుహ్రావర్దీ మంత్రి పర్గాన్ని బర్తరఫుచేయాలి," "దుండగీళ్లను ఉరితీయాలి"అని అట్టముక్కలమీద వ్రాసి గాంధిజీవద్దకు వెళ్లారు.

కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో నిమగ్నుడైవున్న గాంధిజీ వీరికి ఇంకా దర్శనం ఇవ్వలేదు.

హిందూ-ముస్లిం కలహంపై జిన్నా చేసిన ప్రకటన చాలా ముభావంగాని, ఆకును అందకుండా, పోకను పొందకుండా వున్నదనీ, కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు ఇంకా దీన్ని చూడలేదనీ కేసార్ విలేఖరులతో అన్నాడు.

సర్దార్ బలదేవ్‌సింగ్ రక్షణశాఖా మంత్రి 24 వ తేదీన కాంగ్రెస్ కార్యవర్గ సభ జరుగుతుండగా హరిజన వాడకు వచ్చాడు.

కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం నేటికి పూర్తియైన ఒక గంటలోనే జిన్నా-లియాకత్ అలీఖాన్‌గారలు వైస్రాయిని చూశారు. శాఖల పునర్విభజనను గురించే వీరు బహుశా చర్చించివుంటారు. 25-వ తేదీలోపుగా, స్పష్టమైన ఒక ప్రకటన వెలువడవచ్చునని ఇక్కడ అభిజ్ఞులు అభిప్రాయపడుతున్నారు.

హామీ యివ్వవలెనని కాం. లీగును కోరెనా?

శాఖా విభజనముపై పేచీ

న్యూఢిల్లీ, అక్టోబరు 23: తీర్మానము చేయుట చాలదనీ, ప్రస్తుత పరిస్థితులవల్ల కలుగు దుష్ఫలితములు కేంద్రమునకు, రాష్ట్రములకు గూడ సంబంధించియుండునని కాంగ్రెసు వర్గములవారు తలచుచున్నారు ఇటీవల గజన్‌ఫర్ అలీఖాన్, లియాకతాలీఖాను గారలు గావించిన ఉపన్యాసముల ఫలితమును తుడిచివేయునట్టి నిశ్చితమైన వాగ్దానములను కాంగ్రెసువారు కోరినని తెలియుచున్నది.

గాంధిమహాత్ముని ఆదేశనకు మితియే లేకున్నది. సాధ్యమైనంత త్వరలో తూర్పు బంగాళమునకు వెళ్లుయిచ్ఛను ఆయన వెలిబుచ్చెనని తెలియుచున్నది. కాని ఆచార్య కృపాలానీ ఢిల్లీ వచ్చువరకు మహాత్ముడు తూర్పుబంగాళాన్ పర్యటనము ఆపుచేయవచ్చును. ఆచార్యుడు శుక్రవారము వచ్చునని అనుకొనుచున్నారు.

తూర్పుబంగాళా పరిస్థితులను ఆధారముగా గైకొని, కాంగ్రెసు వర్కింగ్ కమిటీవారు ముస్లిమ్‌లీగుపక్షాలు శాఖలను నిర్ణయించు విషయమై విచారించిరి. ఇందు విషయమై కాంగ్రెస్ వారియొక్కయు, లీగువారియొక్కయు అభిప్రాయములు నేడు రాజప్రతినిధికి తెలియజేయబడినట్లు కనిపించుచున్నది. ప్రతివారము జరుగుమంత్రివర్గసభ నేడు జరిగెను. ఈసభ సమాప్తమైన తరువాత పండిత నెహ్రూగారు రాజప్రతినిధితో మాటలాడెనని తెలియుచున్నది. తరువాత జిన్నాగారును, లియాకతాలీగారును కలినివెళ్లి రాజప్రతినిధిని చూచిరి. తాము ముఖ్యమని తలచు శాఖలలో, అనగా విదేశాంగ వ్యవహారములు, దేశరక్షణము, ఆర్థికశాఖ, హోం, వాణిజ్య శాఖలలో తమకు న్యాయమైన పాలుండవలెనని ముస్లిమ్‌లీగువారు కోరినట్లు తెలియుచున్నది. వీనిలో నొకటో, రెండో న్యాయముగా లీగు సభ్యులకు రావలెనని లీగువారు తలచుచున్నారు. ఇందుకు సమాధానముగా, కేంద్రమున నందరు అనుకూలభావమునను, పరస్పరసహకారభావమునను పనిచేయు పరిస్థితులను కల్పించుటత్యవసరమని కాంగ్రెసువారనుచున్నారు. అనుమానమును తొలగించి, సరియైన వాతావరణము నెలకొల్పు భారము ముస్లిమ్‌లీగుపై నున్నదని కాంగ్రెసువారనుచున్నారు. ముఖ్యమైనశాఖలలో లీగువారికి న్యాయమైన వాటా రావలెనను కోర్కెను అంగీకరింప వీలైనను ఆశాఖలకు తగినవారు లభించినప్పుడే ఆ హక్కును అంగీకరింప వీలగునని వారనుచున్నారు. ఉదాహరణగా ఆర్థికశాఖను ప్రత్యేక యోగ్యతలు లేని వారి పరం చేసినయెడల అన్నిశాఖలకు అనర్థం కలుగును. ఎసెంబ్లీసమావేశము రాబోవు వారమున ప్రారంభము కానుండుటచేత ప్రస్తుత ప్రభుత్వసభ్యులను వారిశాఖల నుండి కదల్చుట ఆచరణ యోగ్యముకాదని వారు తెలిపినట్లు విశ్వసింపబడుచున్నది. ఈవిషయమునపై రేపటి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో యింకను విచారణ జరుగవచ్చును. అ. ప్రే.

అధికారులే కారకులు

(1 వ పేజీ తరువాయి)

అయిపోయింది. అయితే మేము కొమిల్ల గ్రామము పోతూ చూచినదానిని బట్టిన్నీ చిట్టగాంగ్ నుంచి తిరిగివచ్చేటప్పుడు చూచినదానిని బట్టిన్నీ నవకాళీ సంక్షోభాన్ని చూడకలిగినదంతా చూచినాము. నేలమట్టానికి అతి సమీపముగా మా విమానము పోయింది. ధ్వంసము అయిపోయినదంతా మా కళ్లకు పొడగట్టినది.

తగలబడిపోతున్న గ్రామంలోనుంచి జనులు పరుగెత్తి పారిపోవడము కండ్లారా చూచినాము. ఆ దృశ్యాన్ని చూచి మేము వారికి అప్పుడే సహాయము చేయవలెనని కొన్నాము. కాని విమానము అక్కడ దిగడానికి వీలుకాదు. తగలబడిపోని గ్రామాలలో జీవకళ ఎక్కడను కనపించలేదు. అవి నిర్మానుష్యముగా ఉన్నవి. ప్రజలు అందరున్నూ కొలవల వైపునున్నూ పడవలదగ్గరకున్నూ వెళ్లిపోవడము చూచినాము. ఒకచోటనను దుండగులు పడకొట్టడమున్నూ ప్రత్యక్షముగా చూచినాము.

మేము స్వయముగా కండ్లారా చూడని విషయాలను కొమిల్ల గ్రామములో ఆయా సంక్షుభిత ప్రదేశాలనుంచి పలాయనము అయివచ్చిన ఆర్తులవల్ల తెలుసుకొన్నాము. వారు అందరున్నూ మహాదారుణావస్థలో ఉన్నారు. దండయాత్ర చేసే సైన్యము అయినా చేయని ఘోరకిరాతకాలు తెల్లవారేటికి ఆయా గ్రామాలలో జరిగినవి. ఇండ్లుఅన్ని తగులపెట్టినారు. యావన్మంది మతమూ మార్చివేసినారు. ఆడవాండ్లను లేవనెత్తుకొనిపోయినారు. తెల్లవారే సరికి అందరున్నూ పాపర్లు అయిపోయినారు. వీరి అందరికి ఏమి కావలెను అనేది ఒక్క సాంఘిక సమస్యేకాదు. సర్కారువారికిన్నీ సమస్యే. అయితే యిప్పుడు బెంగాలును ఏలుతున్నవారికి ఈగోల పట్టలేదు. నవకాళీతిప్పేర జిల్లాలలో జరిగిన సంక్షోభాన్ని తగ్గించి చెప్పడమే వారిపని అయిపోయింది.

ఈ సంక్షోభాన్ని వర్గవైషమ్యాలు అనడము శుద్ధతప్పు మైనారిటివర్గము మీద మెజారిటివర్గమువారు చేసిన యుద్ధము. అందులో మంత్రివర్గమువారున్నూ ఆయా జిల్లా అధికారవర్గము వారున్నూ కలసి సాగించిన యుద్ధము. మతములో అందరూ చేరవలెను. లేదా చచ్చిపోవడమో పారిపోవడమో చేయవలెను. ఈ మహాసంక్షోభము ఆరంభము అయిన అక్టోబరు 10 వ తేదినుంచి ఈనాటి వరకున్నూ సంక్షుభిత ప్రదేశము ఇతరులకు చొరరానిదిగా అయిపోయింది. మైనారిటివర్గాన్ని సర్వనాశము చేయడానికి సంకల్పించుకొన్నారు.

రాజ్యాంగనిర్వహణము పరిపూర్ణముగా భ్రష్టము అయిపోయింది. రాష్ట్రీయ ప్రభుత్వము ఏ చర్యయున్నూ తలపెట్టలేదు. ప్రభుత్వము అనేది ఏదయినా ఉన్నట్లయితే ఈపాటి కయినా సంక్షోభకారకులయిన వారిని అణచివేసి ఉండేది.

బెంగాలు ప్రభుత్వమువారు నవకాళీ జిల్లా మేజస్ట్రీటు యస్. జి. రాయ్ అనే ఆయన్ను సరిగా అక్టోబరు 10 వ తేదీనే నవకాళీనుంచి బదలాయించినారు. ఆయన వెళ్లిపోతూ అసిస్టంటు జిల్లామేజస్ట్రీటు జనాబ్ సాహెబ్ అనే ఆయనకు ఒప్పగించినాడు: నవకాళి జిల్లాకు కొత్త మేజస్ట్రీటు మెక్నరి అనే ఆయన 14 వ తేదిన వచ్చినాడు. అంటే నవకాళీ జిల్లాలో ఆ నాల్గురోజులున్నూ జిల్లా మేజస్ట్రీటు అనేవాడు లేకుండా చేసివేయడము అయింది. ఆ నాల్గురోజులలోనే సంక్షోభము అదివరలోనే ముందుగానే ఏర్పాటు చేసుకొన్న ప్రకారము సంక్షోభము సాగింది. ఆరోజులలో జిల్లాలో శాంతిభద్రతల జవాబుదారీ అంతా జనాబ్ సాయిబుమీదనూ జిల్లాపోలీసు సూపరింటెండెంటు అబ్దుల్లా సాయిబుమీదనూ పడ్డది.

ఈప్రాంతాలలో దుండగులు చెలరేగినారని మాత్రము అంటున్నారు. ఇక్కడ జరిగింది దుండగులు చెలరేగడముకాదు. దుండగులు స్థానికవర్గనాయకులకు అనుచరులుగానె ప్రవర్తించినారు. దండెత్తదలచుకొన్న ప్రదేశాలకు స్థానిక వర్గనాయకులతో దుండగులు పోయి వారు చేయకలిగింది వారు చేసినారు. చొక్కాలూ చిన్నలాగులు తొడుగుకొన్న స్థానికముస్లిము యువకులు ముందుగా బయలుదేరేవారు. ఒకచేతికి ఆకొక చిహ్నము కడియము తొడుగుకొనేవారు. వారివెంట వారికులస్తులు దుండగులు బయలుదేరేవారు. కొలవలలో పడవలమీద కొంతమందిన్నీ రహదారులలో కొంతమందిన్నీ నిర్ణీత ప్రదేశానికి వెళ్లేవారు. వారికి కావలసిన సమస్త పరికరాలున్నూ పడవలలో వారివెంట వచ్చేవి. ఒక్కొక్క ముఠా ఒక్కొక్క పనిచేయడానికి వినియోగించేవారు. ఒక ముఠావారి పని ఇండ్లు తగలబెట్టడము, ఇంకొక ముఠావారి పని లూటీలు చేయడము భూనీలుచేయడము. ఈవిధముగ ఏముఠావారు చేయవలసినపనిని ఆ ముఠావారు పంచుకొని పనిని పూర్తిచేసివేసేవారు. ఒక్కొక్కసారి ఈలపూదే సరికి ఒక్కొక్క ముఠారంగములోకివచ్చి వారు చేయవలసినపనిని వారు పూర్తిచేసివేసేవారు. చచ్చిపోయినవారిని అంత్యేష్టలను అక్కడ వదలివేయకుండా పడవల దగ్గరకు తీసుకొని పోయేవారు. వారు ప్రధానముగా ఉత్తమతరగతుల వారిమీదనే పడినారు. స్టిరప్ పంపులతో కొట్టి నిస్సత్తువుట్టించడానికి అంతపెట్రోలు వారి ఎక్కడనుంచి వచ్చిందో తెలియదు. ఇది నిజముగా ఆశ్చర్యమయిన విషయము. నవకాళిజిల్లాలో తూర్పునుంచి పడమరకు సగభాగము ధ్వంసము అయిపోయింది జిల్లాలో నాల్గు తాలూకాల కింద ఉన్న భాగము న్నూ నాశము అయిపోయింది. నవకాళీ జిల్లాకో అంటుకొని ఉన్న నాల్గుతాలూకాలు తిప్పేర జిల్లాకు సంబంధించినవి వాటిలో కూడా సంక్షోభము వ్యాపించింది. వెంటనే చర్యతీసుకొని సంక్షోభాన్ని అరికట్టక పోయేట్లయితే తిప్పేరజిల్లాకు నవకాళిజిల్లా గతేపడుతుంది. ప్రభుత్వము వారు అటువంటి పనితలపెడతారనే సూచనలు ఏవీన్నీ ఇంతవరకూ కనబడడము లేదు. లూటీచేస్తూ ఉండగా చూచి అరెస్టు చేసినవారినే మామూలు పూచికత్తుమీ విడుదలచేస్తున్నారని తెలుస్తూ ఉంది.

ఇప్పుడు ముఖ్య సమస్య ఆర్తరక్షణము. అందుకు సంక్షుభిత ప్రదేశాలకు రవాణాసౌకర్యాలను ఏర్పాటు చేయవలెను. ఇది మిలటరివల్లనే సాధ్యము అవుతుంది. అయితే అల్లరి మూకలను వారి యిష్టము వచ్చినట్లుగా చేయడానికి మిలటరివారికి అధికారము యివ్వవలెను. దుండగుల చేతులలోచిక్కుపడిపోయిన ఆర్తులను రక్షించవలెను. అట్లా చేయకపోయేట్లయితే వారందరున్నూ నిరాహారమువల్ల చచ్చిపోతారు. ఆ యాప్రాంతాలకు చేరిన ఆర్తులకు అన్నము పెట్టడము రెండో సమస్య. ఇప్పటికి తిప్పేర జిల్లాలో వివిధ ప్రాంతాలలోనూ నలభయి వేలమంది ఆర్తులు ఉన్నారు, అధికారులు కానీ అనధికారులు కానీ వీరికి,అన్నం దొరకే ఏర్పాటు చేయవలెను.

కార్యవర్గ తీర్మానం

(1 పేజీ తరువాయి)

గూడ ఆయన దర్శించును. ఆయన నివేదికకై సభవారు వేచియున్నారు. తమకు తెలియజేయబడిన విషయముల నన్నిటిని విచారించినమీదట యింకను గైకొనవలసిన చర్య విషయమై సభవారు సలహా నొసంగెదరు. అ. ప్రే.

జిన్నా ఖండనము

న్యూఢిల్లీ, అక్టోబరు 24: దేశమునందలి ఆల్పరులను నిరసించుచు, సహనభావము చూపవలెనని కోరుచు ముస్లిమ్‌లీగు అధ్యక్షుడగు జిన్నాగారు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు:

"నవకాళీ ఆల్పరుల విషయమై నమ్మకమైన వార్తలేమైనా వచ్చునేమో యని నేను ఆతురతతో యెదురుచూచుచుంటిని. వార్తాహరసంఘములు గోరంతలు కొండంతలుచేసి ప్రకటించినవార్తలు, అత్యంతానర్థహేతువులగు వార్తలు నిరాధారము లైనందుకు నేను సంతసించుచున్నాను. ఐనప్పటికి, ధన ప్రాణనష్టమునకు కారణభూతమైన ఈ అల్లరులను అక్రమములను నేను ఖండించుచున్నాను. ఈ అల్లరులలో ఆవలంబింపబడిన క్రూరచర్యలను నేను నిరసించుచున్నాను. ఈ భీభత్సమును ఆపుచేయవలసినదని హిందువులకును మహమ్మదీయులకునుగూడ నేను హృదయపూర్వకమగు విజ్ఞప్తి గావించుచున్నాను. గొప్ప చరిత్ర గొప్పనాగరికతలకల హిందూ జాతికీర్తికి, మహమ్మదీయజాతి కీర్తికి యిది తీరని కళంకము. ఈ అల్లరులు ఒక్క బంగాళములో మాత్రమేగాక, బీహారు, సం॥ రా॥ ములు, మద్రాసు, బొంబయి రాష్ట్రములలోగూడ జరిగి యుండుట చేత యిదివరకే మనకు అప్రతిష్ఠ వాటిల్లినది. ఈ పరిస్థితులను మనము స్వప్రయోజనమునకై ఉపయోగించుకొన కుందుము గాక! దేశమునందంత జరిగిన విషాద సంఘటనలను పురస్కరించుకొని మనము మంత్రివర్గములను ఆసులో కండెదల మాదిరి చేయకుండెదముగాక! కలహించుట కెప్పుడు యిద్దరు అవసరము. ఇరుపక్షముల నాయకులు మానవకోటి పేర, యిప్పుడు జరుగుచున్న దానిని అంతము చేయు దగుదురు. రాజకీయములలో మనము తగవు లాడుకొనుచుండవచ్చును. మన నమ్మకాలు, ఆశయములు వేరై యుండవచ్చును. వాని విషయమై మనము పోరాడెదము. కాని హేయమైన యిట్టి పద్ధతులద్వారా మన మెన్నటికి పోరాడరాదు. ఇస్లామ్ సిద్ధాంతములకు కట్టుబడియుండవలెనని, బలహీనులను రక్షింపవలెనని, సంపూర్ణముగా సహనభావము చూపవలెనని, శాంతిభద్రతలు నెలకొనుటకు అన్నివిధముల తోడ్పడవలెనని, ఇస్లామ్‌కీర్తి దక్కింపవలెనని నేను మహమ్మదీయులను, ముఖ్యముగా ముస్లిమ్‌లీగు సభ్యులను కోరుచున్నాను. హిందువులుగూడ యిట్టులే ప్రవర్తింపవలెనని నేను కోరుచున్నాను." అ. ప్రే.

బెంగాల్ మంత్రివర్గం చర్చ

కలకత్తా, అక్టోబరు 24: ఈ రోజున బెంగాలు మంత్రివర్గమువారు నవకాళీ తిప్పేర జిల్లాలను గురించి మూడుగంటల సేపు చర్చించినారు. ఈ సమావేశానికి హాజరు అయ్యేటందుకు ప్రత్యేకముగా డార్జిలింగు నుంచి గవర్నరు కలకత్తా వచ్చినారు. ఆయనరేపుతిరిగి డార్జిలింగ్ వెళ్లిపోతా

శ్టాండర్డు జనరల్ అస్యూరెన్సు కంపెనీ, Ld.
విశ్వభారతి ఇన్సూరెన్సు కంపెనీ, Ld.
దీపక్ జనరల్ ఇన్సూరెన్సు కంపెనీ, Ld.

సమిష్టి మద్రాసు బ్రాంచి:
378, యస్ ప్లనేడ్, మద్రాసు.
అగ్నిభీమా, మోటారుకార్లుభీమా, సముద్రభీమా మొదలైన అన్నివిధముల ఇన్సూరెన్సులు చేయబడును.
వివరములకు వ్రాయుడు.
పలుకుబడిగల ఏజంటులు కావలెను.
నందూరు రామకృష్ణారావు, అసిస్టెంటు బ్రాంచి మేనేజరు.
టి. యస్. ముత్తుస్వామి, బ్రాంచి మేనేజరు.

అమ్మకమునకు సిద్ధముగా వున్నవి

ఖాళీ నూనె డ్రమ్ములు
16 గేజి మైల్డు స్టీల్ షీట్లు

- ఖాళీ నూనె డ్రమ్ములు:-20, 30, 45 గ్యాలనుల సైజులు వెంటనే డెలివరీచేయుటకు స్టాకులు సిద్ధముగా వున్నవి.
- 16 గేజి మైల్డు స్టీల్ షీట్లు—6' X 8' సైజువి. మన్నికగలవి. శ్రేష్ఠమైనవి. ఇండ్లు, బిల్డింగుల గోడలకు, కప్పులకు పనికివచ్చును.

Cooch Behar Industries Ltd.
174, Harrison Road, Calcutta.
Phone B. B. 50113.



మొక్కకు రక్షణ కావాలి

ఆవిధంగానే బిడ్డకు - అరుదైన పూల మొక్కల కంటె గూడ ఎక్కువ రక్షణ కావలెను. విద్య, మంచి యిల్లు, సంచారము, బిడ్డకు రక్షణ యివన్ని ముందుచూపుగల వివేకవంతులైన తలిదండ్రులచే యొసంగబడవలెను. రూబీ పాలిసీ తీసికొన్న యెడల ఇవి సాధ్యమగును.

రూబీ జనరల్
యిన్సూరెన్సు కంపెనీ., లిమిటెడ్.

తీవితము, అగ్ని, నౌక, మోటారు, ప్రమాదములు, విమానదళము, పైలట్ మరియు విమాన ప్రయాణీకుల రిస్కుల భీమా మోటార్ బండ్లకు మూడవపార్టి రిస్కు వ్యాపారము చేయబడును.

చేర్మన్: బి. ఎం. బిర్లా.
హెడ్డాఫీసు: 8, రాయల్ యెక్స్ఛేంజి ప్లేస్, కలకత్తా.
మద్రాసు ఆఫీసు: 337, తంబుచెట్టివీధి, జి. టి.
కోయంబత్తూరు ఆఫీసు: టవర్ బిల్డింగు, వెరైటీ హాల్‌రోడు.
ఏజెంసీకు చీప్ ఏజంట్లు: చిమలాల్ దేశాయ్ & కో, మహాబూర్ బిల్డింగు, మెయిన్‌రోడ్, కొలంబో.

అక్టోబరు 25న విడుదల చేయబడినది
నాదబ్రహ్మమునుండి అమరగానామృత సారమును అనన్యచలన చిత్రరూపముగా మథించి
శ్రీ రేణుకావారు
"త్యాగయ్య"
ను ఆంధ్రావనికి ఈదిగువ కేంద్రములలో సమర్పించుచున్నారు:-



విజయనగరం- పూర్ణథియేటర్
విశాఖపట్టణం- పూర్ణథియేటర్
కాకినాడ- సినిమా మేజెస్టిక్
రాజమండ్రి- మినర్వాటాకీస్
బెజవాడ- లక్ష్మిటాకీస్
గుంటూరు- న్యూసిటి టాకీస్

నిర్మాతలు:
శ్రీరేణుకా ఫిలిమ్సు లిమిటెడ్.
త్యాగరాయనగర్, మద్రాసు.
ఉత్తర సర్కారులకు, రాయలసీమకు డిస్ట్రిబ్యూటర్లు: పూర్ణపిక్చర్సు, బెజవాడ.

విద్యార్థుల డిటెన్షన్ వ్యతిరేకాందోళన

గుంటూరు, బందరు కాలేజీల స్థితిగతులు

పిఠాపురం హైస్కూలు హెడ్మాస్టర్ చర్య

మద్రాసు, అక్టోబరు 23: బందరు హిందూ కాలేజి విద్యార్థుల సమ్మె విషయమై విద్యాశాఖ మంత్రి, ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు, విద్యాశాఖ డైరెక్టరు మొదలగు అధికారులతో మాట్లాడుటకు బందరునుంచి రావి సీతారామయ్య, సుంకర సత్యనారాయణ, బొబ్బాగాగేశ్వరరావు, గరికిపాటి సీతారామయ్య, కె. రామకోటేశ్వరరావుగార్లతో కూడిన ఒక రాయబారసంఘం మద్రాసువచ్చింది. ఆ సంఘం వారి క్రింది ప్రకటన చేశారు.

కృష్ణాజిల్లా కలెక్టరుగారు మధ్యవర్తి గావచ్చి చెప్పినా వినకుండా, బందరు కాలేజి ప్రిన్సిపాలుగారు కాలేజీని నిరవధికంగా మూసేశారు. విద్యార్థులు కాలేజీపాలక సంఘసభ్యుల్ని నిన్నమొన్న కలుసుకున్నారు. కాలేజీని మూసివేయటం అక్రమం. అనాలోచితంగా వేసిన రెండేసి రూపాయల జరిమానాల్ని వెంటనే రద్దుచేసి, కాలేజీ తెరవాలి. బందరు, గుంటూరుకాలేజీల సమస్య కేవలం ఆంధ్రదేశ విద్యార్థులకేకాకుండా, అసలువిద్యార్థి ఉద్యమానికే సంబంధించిన ప్రధానసమస్య. దీన్ని వెంటనే పరిష్కరించకపోతే ఎన్నో చిక్కులు కలుగుతాయి. కనక ఈ విషయమై యావదాంధ్రదేశంలోని విద్యార్థులూ, తీవ్రమైన ఆందోళనచేసి అధికారులమీద తగిన ఒత్తిడి తీసుకురావాలి ప్రజాభిప్రాయాన్ని యీ సమస్య మీదికి కేంద్రీకరింపజేయాలి. ఈ సందర్భంలో తలిదండ్రుల సంఘాలూ యితర ప్రజాసంస్థపత్రికలూ మాకు అన్ని విధాలా తోడ్పడాలని విన్నవిస్తున్నాం.

పత్రికలవారికి పోషకులకు వినతి

బందరు హిందూ కాలేజీ, హైస్కూలు విద్యార్థుల సమ్మె సంఘంవారి విజ్ఞప్తి చేశారు:

బందరులో కొనసాగుతున్న సమ్మెకూ ఏ అర్థసైజేమనకు సంబంధములేదు. విద్యార్థులందరు కలిసి యీ సమ్మెను నడుపుటకు, సమ్మె కార్యాచరణ సంఘమును ఎన్నుకొన్నారు. ఈ సమ్మె కార్యాచరణ సంఘము హిందూ కాలేజీ, హైస్కూలు విద్యార్థులకోర్కెలు తీరేవరకు పోరాటము నడుపుతుంది. ఈ సమ్మెను విచ్ఛిన్నము చేయాలని ప్రిన్సిపాలుగారు విపరీతమైన అసత్యప్రచారమునకు దిగారు. కనుక ప్రిన్సిపాల్‌గారి ప్రచారమును నమ్మక విద్యార్థుల న్యాయమైన కనీసపు కోర్కెలను గుర్తించి మాకు పూర్తి సహకారమును ఇవ్వవలసినదిగా తల్లిదండ్రులను, పత్రికాధిపతులను, సోదర విద్యార్థులను కోరుచున్నాము. విరాళము పంపువారు జి. జగన్నాథరావు కార్యదర్శి సమ్మె కార్యాచరణ సంఘం ఇంగ్లీషుపాలెం బందరు, విలాసానికి పంప ప్రార్థన.

బందరుకాలేజి ప్రిన్సిపాలు ప్రకటన

బందరు కాలేజి ప్రిన్సిపాలు శ్రీ కాజ శివరామకృష్ణరావుగారు, ఆ కాలేజీ విద్యార్థులసమ్మె విషయమై ఈ దిగువ ప్రకటనచేశారు: ఏప్రిల్ ఒక రాష్ట్రీయ విద్యార్థి యోగస్థ సూచనప్రకారం 18 వ తేదీన డిటెన్షన్ విధానానికి వ్యతిరేకంగా సమ్మె, ప్రదర్శనలు చేయనున్నట్లు 17 వ తేదీ ఉదయం తెలియరాగా, అట్లా సమ్మె, ప్రదర్శనలు చేయరాదనీ, అది క్రమశిక్షణనిబంధనలకు విరుద్ధమనీ, వాటిల్లో పాల్గొంటే జరిమానాకు అర్హులౌతారనీ ప్రిన్సిపాలు, హైస్కూలు హెడ్మాస్టరూ నోటీసు చేశారు.

ఈ హెచ్చరికను ఏమాత్రం లక్ష్యపెట్టకుండా విద్యార్థులు 18 న సమ్మెనిర్వాటు చేశారు. క్లాసులకు హాజరుకాదలచిన పాలాలుమంది విద్యార్థులు ఆవరణలోకి పోకుండా సమ్మెదారులు పికెటింగు చేసి, అడ్డుపడ్డారు. కొందరు గేట్లకు అడ్డంగా పడుకొన్నారు. అయినా కాలేజీకి 800 పైచిలుకుమందీ, హైస్కూలుకు దాదాపు 150 మంది హాజరైనారు.

సాయంకాలానికి పరిస్థితి విషమించింది. పికెటింగు హద్దుమీరిపోయింది. కాలేజీకి వెళ్ళిన, వెళ్ళ ప్రయత్నించిన విద్యార్థులను చేయిచేసుకోవడంకూడా జరిగింది. క్లాసు రూములోకి రాళ్ళురువ్వారు. గేటుదగ్గర ప్రిన్సిపాలు కారును అటకాయించి, దుర్భాషలాడారు.

19-వ తేదీ శనివారం హైస్కూలు పనిచేసింది. పని సవ్యంగా జరిగిపోయింది. శని, ఆదివారాల్లో కాలేజీ తాలూకు స్పెషలు క్లాసులూ, టెస్టులూ కూడా విద్యార్థులు మామూలుగానే వచ్చారు. 20-వ తేదీ ఆదివారం నాడు కొందరు విద్యార్థులు హెడ్మాస్టర్నీ ప్రిన్సిపాల్నీ కలుసుకొని జరిమానాలను రద్దుచేయించవలసిందనీ, సమ్మెలో పాల్గొన్నవారి నెవరినీ శిక్షించమని హామీ ఇవ్వవలసిందనీ కోరారు. ఇందుకు ఒప్పుకోకపోతే సోమవారం నుంచీ మళ్ళీ సమ్మె సాగిస్తామని చెబితిరించారు. అటువంటి హామీ ఇస్తే, విశ్వవిద్యాలయమూ, ప్రభుత్వము ఏర్పరచిన నియమ నిబంధనల కనుగుణంగా ఏర్పరచిన క్రమశిక్షణనిబంధనలను బాహాటంగా వ్యతిరేకించి ప్రవర్తించినవారిని క్షమించినట్లవుతుంది. కనక ఆ హామీ ఇవ్వడానికి వీలులేదు. కాలేజీలో చేరినప్పుడు విద్యార్థులూ, వారి పోషకులూ ఈ నిబంధనలకు ఒప్పుకొన్నట్లే.

పోతే సోమవారంనాడు, సమ్మె తిరిగి ప్రారంభమయింది. గేట్లవద్ద పికెటింగు, ఆటంకం ఏర్పాటుచేశారు. లోపలికి వెళ్లదలిచినవారికి దారి కల్పించడానికి పోలీసులుంచేసిన ప్రయత్నంకూడా, కొందరు విద్యార్థినులు పికెటర్లతోచేరి గేటుకు అడ్డంగా పరుండడంవల్ల ఫలించలేదు. ఆరోజుకు సంస్థను మూసివేయడం వినా గత్యంతరం లేకపోయింది.

ఆరోజునే జిల్లా మేజస్ట్రేటుగారు జోక్యంచేసుకొని, విద్యార్థులకు వారు చేసిన దిక్రమమని చెప్పి ప్రయత్నించి, వారి ప్రతినిధులు ప్రిన్సిపాలునూ, పాలకవర్గ కార్యదర్శినీ కలుసుకొని తమ ఇబ్బందులు తెలుపుకోవలసిందని సూచించారు తదనుసారంగా మధ్యాహ్నం 2-30 కు ఒక సమావేశం జరిగింది. జిల్లా మేజస్ట్రేటుగారు కూడా హాజరైనారు విద్యార్థుల ప్రవర్తనలో గల సాధకబాధకాలను సవిస్తరంగా చెప్పి, ఇకముందు ఇట్టివి చేయమని హామీఇస్తే జరిమానాలు రద్దుచేయడానికి ప్రిన్సిపాలుగారు సిద్ధంగా ఉన్నాడు కనుక ఆయనతో సమాధానానికి రావలసిందని జిల్లా మేజస్ట్రేటుగారు విద్యార్థులకు సలహా ఇచ్చారు. ఆ హామీ ఏమీ లాభించలేదు. ఆ ప్రయత్నం ముగిసి సమ్మె యథాప్రకారం జరుగుతోంది. 22 ఉదయం కాపలావాళ్ళను కొడతామని బెదిరించారు. ఈ పరిస్థితులలో పనిపాటులు సక్రమంగా జరగడం అసాధ్యం అనే ఉద్దేశంతో కాలనిర్ణయం లేకుండా కాలేజీ మూసివేయడమయింది.

ఏ. సి. కాలేజీ సమ్మెకమిటీ ప్రకటన

ఏ. సి. కాలేజీ సమ్మె సంఘాధ్యక్షులు గరికపాటి అప్పయ్యశాస్త్రిగారి ప్రకటన చేశారు.

ఏ. సి. కాలేజీ ప్రిన్సిపాలుగారు, తొలగించిన విద్యార్థులందరినీ తిరిగి చేర్చకొందురని అన్నాప్రగడ కామేశ్వరరావుగారికిచ్చిన హామీపై 14 వ తేదీన 10 గం. 30 ని. లకు విద్యార్థులంతా కాలేజీకి వెళ్లినప్పటికికూడా, ప్రిన్సిపాలుగారు కాల నిర్ణయములేకుండా కాలేజీ మూసివేశారు.

కాలేజీని తెఱవని విద్యార్థులందరినీ తిరిగి చేర్చకొనుటకు ప్రిన్సిపాలుగారికు పురప్రముఖులద్వారా రాయబారములు పంపి తీవ్రప్రయత్నము చేస్తున్నాము. గౌరవనీయమైన నిర్ణయమునకు మేము సర్వదా సిద్ధులమే. అయినను ప్రిన్సిపాలుగారు పట్టనపట్టు వదలక విద్యార్థుల కోర్కెలకు సమీపించుచున్నారు. కాన విద్యార్థులందఱు సంఘటితశక్తితో, క్రమశిక్షణతో అధికారులపై తీవ్రపోరాటము సలుపవలసివచ్చును. అందువలన రాష్ట్రమంతటినుండి సహాయ మవసరమైయుండును గనక ప్రజాసంస్థలన్నియు, విద్యాభిమానులందఱు ఏ. సి. కాలేజీ విద్యార్థులపట్ల సానుభూతిని ప్రకటించవలెననియూ, అవసరమైనప్పుడు సర్వవిధముల తోడ్పడవలెననియు ప్రార్థించుచున్నాము. విద్యార్థులందఱు దృఢతరమగ సంఘటితులై న్యాయమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని తమ న్యాయమైన హక్కులను సంపాదించుకొని విద్యార్థిలోక ప్రతిష్ఠను కాపాడవలెనని హెచ్చరిస్తున్నాము.

పిఠాపురం హైస్కూలు హెడ్మాస్టరు చర్య

పిఠాపురం, అక్టోబరు 22: ఈ రాత్రి హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ చిల్లరిగి భీమసేనరావుగారు, 18-వ తేదీన డిటెన్షన్ వ్యతిరేక ప్రదర్శనలోనూ, సమ్మెలోనూ పాల్గొన్న 800 మంది విద్యార్థులకు తలో రూపాయి 19మంది విద్యార్థులకు 5 రూపాయలు జరిమానా విధించి, అది వెంటనే తమ్మపణ పత్రాలు ఇవ్వనిచో తప్పనిసరిగా బహిష్కరించుట చాలు దీని మీద పట్ట విద్యార్థులు సమ్మె కొనసాగించడానికి నిశ్చయించారు.

డిటెన్షన్ విధానం రద్దుచేయాలి

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి కాంగ్రెస్ ఆఫీసు కార్యదర్శి ఎస్. భద్రయ్యగారు ఈదిగువ ప్రకటనచేశారు. విద్యార్థిలోకము చేయు ఆందోళనను, అందుకు కారణాలను ప్రజానీకమంతా గమనించియే యుంటుంది. తుస్సుమన్నట్టి విద్యావిధానము స్వాతంత్ర్యమునకు పురోగమించే భారత విద్యార్థిలోకానికి కంటకప్రాయమైయుండగా దానికి తోడు వివిధ కాలేజీలలోను, హైస్కూళ్ళలోను విద్యాలయాధికారులు విద్యాశాఖాధికారులు అనుసరించు అభివృద్ధి నిరోధక విధానము విద్యార్థులకు మరింత యసంతృప్తిని గలిగించుచున్నది.

ముఖ్యంగా ఆంధ్రక్రైస్తవ కళాశాల, బందరు హిందూ కాలేజీ ప్రిన్సిపాలులిద్దరు అవలంబించుచున్న విధానము విద్యార్థులకు తీరని అవమానము తెచ్చిపెట్టినది. ఆంధ్రరాష్ట్ర విద్యార్థి కాంగ్రెస్ ఆదేశానుసారం అన్ని హైస్కూళ్ళలోను, కాలేజీలలోను 18 తేదీ డిటెన్షన్ వ్యతిరేకదినముగ పరిగణించి, సమ్మెలు జేసి గుంటూరు కాలేజి ప్రిన్సిపాలు చర్యను ఖండిస్తూ తీర్మానములు గావించి సందులకు అనేకచోట్ల విద్యార్థులపై శిక్షలు విధిస్తున్నారు. ఈ అలజడి ఫలితంగా విద్యార్థులలో కలిగిన సంచలనాన్ని గమనించి ప్రభుత్వము, జాతీయనాయకులు, విద్యాలయాధికారులు విద్యాశాఖాధికారులు తమ జాగ్రత్తవహించి విద్యార్థులకోర్కెలు గమనించి డిటెన్షను విధానం రద్దుజేసి, ఆపఖ్యాతి మైన ప్రస్తుత నిధానాన్ని వీలైనంత త్వరలో తుదముట్టింపజేయు ప్రశ్నించాలి.

కర్నూలుజిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

కర్నూలు, అక్టోబరు 24: రానున్న జిల్లా బోర్డు ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థులను నిర్ణయించే నిమిత్తం జిల్లా కాంగ్రెసు సంఘకార్యవర్గంవారు ఇక్కడ నిన్నా మొన్నా సమావేశమైనారు. కంభం తాలూకా నాచెర్ల పోర్కా అభ్యర్థి నిర్ణయం విషయంలో భేదాభిప్రాయం రావడంవల్ల జి. కాం. సం. అధ్యక్షుడు గొపవరం రామిరెడ్డిగారూ మరి 5 సభ్యులూ నిన్న సమావేశంలో నుంచి వెడలిపోయారు.

జి. కాం. సం. కార్యదర్శిగారూ మిగతా సభ్యులూ తర్వాత ఆర్. కె. ఆనందలింగారెడ్డిగారి అధ్యక్షతను సమావేశం కొనసాగించి, అన్ని నియోజక స్థానాలకూ అభ్యర్థులను నిర్ణయించారు.

సమావేశంనుంచి వెడలిపోయిన రామిరెడ్డిగారూ తదితరులూ వేరే సమావేశమైనవారంతటవారు వేరే అభ్యర్థులను నిర్ణయించినట్లు తెలుస్తున్నది. స్వ. వి.

మద్రాసు ప్రభుత్వము: రవాణాశాఖ

మద్రాసు ప్రభుత్వమువారు మోటారు రవాణాశాఖలో తీసికొను రానున్న మార్పులు మోటారు రవాణాబండ్ల కంపెనీలవారికి కొద్ది సదుపాయములను కలగజేయును. ప్రస్తుతమున్న రిజినల్ ట్రాన్సుపోర్టు అథారిటీలూ, వాటి ఆఫీసర్లూ సక్రమముగ నడచుకొనుట లేదు గాన జిల్లా ట్రాన్సుపోర్టు ఆఫీసర్లు, బోర్డులు, మరల సృష్టించవలసి వచ్చినది. ప్రస్తుతమున్న పోలీసు కంట్రోలుపద్ధతిపోయి, ఎగ్సయిజు డిపార్టుమెంటు, రైల్వే డిపార్టుమెంటులో వలె, జిల్లా ట్రాన్సుపోర్టు ఆఫీసరుకు లోబడియుండే పోలీసు కంట్రోలు ఏర్పడితేగాని ట్రాన్సుపోర్టు డిపార్టుమెంటు పరిపాలన నిర్దుష్టముగ జరుగదు.

మనరాష్ట్రములో ముందు రానున్న యీ పరిశ్రమ జాతీయత్వమునకు తోడ్పడలంటే డ్రయివరు, కండక్టర్లు మెకానికులకు కనీసపు వేతనములు తదితర సౌకర్యములు యివిడ్చి ప్రభుత్వమువారు యిస్తూడే ఒక చట్టమును వెంటనే చేయవలెను.

మోటారు రవాణా శాఖా కార్మికులను తయారుచేయుటకు రాష్ట్రములో విశాఖపట్నం, బెజవాడ కడప, మద్రాసు, కోయంబుత్తూరు, మధుర, సేలం, కాలికట్టలలో తర్ఫీదు తరగతులను ఏర్పాటు చేసి కనీసము ఆరు నెలల తర్ఫీదు అయినవారినే యివ్వవలెను. ఆ తర్ఫీదు అయి సర్టిఫికెటు పొందినవారికే మోటారు కంపెనీలు, సర్వీసులవారు వుద్యోగములు యివ్వవలయునని వుత్తర్వులు జారీ చేయవలెను. ప్రస్తుతము పని చేయుచున్న కార్మికులకు రాబోవు నియమములను యివ్వవలయును. మోటారు కంపెనీలవారు స్థలము పెంచులు యిచ్చి తమకు కంపెనీలకు కావలసిన వారిని ఆయా తర్ఫీదు పాఠశాలలో శ

20 అణాలు రూపాయికి

మీరు టైరులను కొనేటప్పుడు, ఫైర్‌స్టోన్ టైరులను కొని, మీరు పెట్టించే ప్రతి రూపాయకు 20 అణాల ప్రతిఫలం పొందండి. పేటెంటైన ప్రత్యేకమగు గంలో ముంచే పద్ధతితో ఫైర్‌స్టోన్ టైర్లు తయారుచేయబడుటచే నిండా ఎక్కువ మైళ్లు నడచును. ఈ విధముగా మీకు అదనపు విలువచేకూరును. టైర్లు సగిలిపోకుండయున్ను ఎక్కువమైళ్లు నడవనందానికిన్నీ, అదనపు రక్షణ యేర్పడుటకు, గంలో ముంచుటవల్ల గుడ్డపొరలు రబ్బరుతో కలుసుకొని పోవును.



గంలో ముంచిన టైరు ఇదియొక్కటి మాత్రమే

Firestone

ఫైర్‌స్టోన్ టైర్ అండ్ రబ్బర్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్.

బొంబాయి – మద్రాసు – కలకత్తా – బెంగుళూరు – నాగపూర్
లాహోరు – ఢిల్లీ – కరాచి – కొలంబో – లక్నో

పుష్పము మీ అదృష్టమును తెలుపును

ఏదైన పువ్వుపేరు వ్రాసి మీ పేరు, చిరునామాతో మాకు పోస్టుకార్డు పంపండి. రాబోయే 12 నెలలకు మీభవిష్యత్తును గూర్చిన వివరాలతో కవరును రూ 1–4–0 కు (ప్రత్యేకము) మీకు పంపుతాము. ఆ వివరాలలో అనేకవిషయములతోబాటు ముఖ్యంగా మీ వ్యాపారలాభ నష్టాలు, ఉద్యోగములో అభివృద్ధి, నౌకరీ బదిలీ, పుట్టుక, వివాహము, ఆనందము, శారీరకబాధలు, దుష్టగ్రహబాధలనుండి రక్షింపబడుటకు మార్గము సూచింపబడును. ఒకసారి చూచినచో మా తోస్కపు నిజాయితీ మీకు బుజువు కాగలదు. 6(2–70)

SHREE MAHAVIR SWAMI JYOTISH KARYALAYA,
(A. P. M.) KARTARPUR ((JULLUNDUR)



పట్టణ వార్తలు

పెట్రోలు కూపన్లు

మదరాసు, అక్టోబరు 25: ప్రైవేటు మోటారుబండ్లకు మోటారు పెట్రోలు 1946 నవం, డిశం, 1947 జనవరి నెలలతో అంతమయ్యే మూడుమాసాలకు లేక్ పెట్రోల్ కూపన్లు వేసేరియందలి పోలీసు డిప్యూటీ కమిషనరు ట్రాఫిక్, లైసెన్సింగు ఆఫీసులో అక్టోబరు 25 తేదీ మొదలు దరఖాస్తుదార్లకు జారీచేయడమగును. దరఖాస్తుల నమూనా పత్రాలు పైకార్యాలయంలో పొందవచ్చును.

మదరాసుకు విదేశీయ జొన్నలు

మదరాసు, అక్టోబరు 24: 8135 టన్నుల అర్జంటైన జొన్నలతో యస్. యస్. ఇకిన్నాస్ అనే స్టీమరు యీదినం మదరాసుకు వచ్చింది. ఈ జొన్నలు యావత్తు మదరాసు రాష్ట్రానికి నిర్దేశింపబడి యున్నవి.

యస్ యస్ ఫోర్టు లారెన్సు అనే స్టీమరు 8627 టన్నుల అర్జంటైన జొన్నలతో మంగళవారంనాడు కొచ్చిన్ చేరుకొన్నది. ఈ మొత్తంలో 4000 టన్నులు తిరువాన్కూరు సంస్థానానికి తతిమ్మ చెన్నరాష్ట్రానికి పంపడమగును.

తూర్పు బెంగాల్ సహాయనిధి

తూర్పు బెంగాలులో నవఖాళి తిప్పేరా జిల్లాలందు అత్యాచారాలకు గురియైనవారికి సహాయపడు నిమిత్తం ధన సహాయం కావలసియున్నదని విరాళాలు యివ్వదలచేవారు తమ పైకమును ఎర్రబాలచెట్టి వీధిలోని నాక్ బ్యాంకికి పంపవచ్చునని సహాయనిధి అధ్యక్షుడు శ్రీ కే. యస్. దలాలుగారు విన్నవిస్తున్నారు.

మదరాసు గవర్నరు సంచారం

మదరాసు, అక్టోబరు 22: మదరాసు గవర్నరుదంపతులు సపరివారంగా తిరువాంకూరు, తిరునల్వేలి, తిరుచినాపల్లి, తంజావూరు దక్షిణార్కాడులలో పర్యటనం చేయుటకు వెళ్లారు.

బొబ్బిలి రాజావారితో సంప్రతింపు

మదరాసు గవర్నరుగారు అక్టోబరు 21 తేదిని గిండి రాజభవనంలో శ్రీ బొబ్బిలి రాజావారితో సంప్రతించారు.

చెన్నరాష్ట్ర వ్యవసాయదార్ల మహాసభ

చెన్నరాష్ట్ర వ్యవసాయదార్ల మహాసభ విషయనిర్ణయసభ నెం 16 బ్రాడ్వే యందలి ఛేంబర్ భవనంలో శుక్రవారం సాయం 5 గంటలకు శనివారం మధ్య 11 గంటలకు జరుగును. ఆదివారం 27 వ తేదీ నాడు వ్యవసాయమంత్రి శ్రీ పి. యస్. కుమారస్వామి రాజాగారు ఉ. 9-30 గం. మహాసభ ప్రారంభోత్సవం జరుపుతారు. శ్రీ బి. రామచంద్రారెడ్డిగారు అధ్యక్షత వహింతురు. న్యాయశాఖామంత్రి శ్రీ కే. భాష్యంగారు సభలో ఉపన్యసిస్తారు. మధ్యాహ్నమునుండి సా. 6 గంటలవరకు మహాసభవారు తీర్మానాలు చర్చించి ఆమోదిస్తారు. వ్యవసాయదార్లకు ప్రయోజనమైన వస్తువుల సినిమాప్రదర్శనముకూడా ఏర్పాటుచేయబడియున్నది.

అధికలాభాలు వస్తునిలవల కంట్రోలు ఉత్తరువుల రద్దు

అధికలాభాలు వస్తునిలవల కంట్రోలు ఉత్తరువులు 30-9-46 తేదీతో అంతమైపోయిన కారణమున వాడుకవస్తువుల పంపకం ధరల నిర్ణయము విషయమై సివిలు సప్లయిల కమిషనరకు ఉండిన అధికారము ఆనాటితో అంతమైనది. ఆయా వస్తువులకు సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాలు ఏవైనా పరిష్కారం కాకున్నట్టయితే అవి ముగిసినట్లే భావించాలని ప్రభుత్వ ప్రకటన చాటుతున్నది.

"రేపు 26-10-46 వ తేదీ సాయంకాలము 5 గంటలకు ఆంధ్రమహిళాసభ భవనములో శ్రీ అరవింద పాదసేవానందగారు 'స్త్రీల సమస్యలు-శ్రీ అరవింద ఆశ్రమం' అనే విషయమై తెలుగులో ఉపన్యసించెదరు.

ప్రపంచ విద్యార్థి నాయకులరాక

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి ఎ. యస్, ఆర్. క్రిష్ణగారిలా ప్రకటిస్తున్నారు:—

ఇటీవల ప్రేగులో జరిగిన ప్రపంచ విద్యార్థి కాంగ్రెసుమహాసభలో భారతదేశమునుండి వెళ్లిన విద్యార్థి కాంగ్రెసు ప్రతినిధులు విద్యార్థి కాంగ్రెసే భారత విద్యార్థిలోకాని కంతటికి ప్రాతినిధ్యం వహించే సంస్థయని ప్రపంచ విద్యార్థి ప్రతినిధుల యెదుట చెప్పారు. నిజా నిజములు తెలుసుకొనేందుకు ప్రపంచ విద్యార్థి కాంగ్రెసువారు భారతదేశమునకు రాయబారవర్గమును పంపుచున్నారు. వారు కొలదిరోజులలో రాగలరు. వారిచ్చట మూడు నెలలుండి వివిధ ప్రదేశములను సందర్శించి ముఖ్యంగా విశ్వవిద్యాలయములో విద్యార్థి కాంగ్రెసు బలము నవలోకించి ప్రపంచ విద్యార్థి కాంగ్రెసువారికి నివేదిక నర్పిస్తారు.

ఆజాద్ హింద్ ఫౌజ్ దినోత్సవం

ఆంధ్రరాష్ట్ర మహిళా కాంగ్రెస్ రాజకీయ కళాశాల

మద్రాస్, అక్టోబరు 23:

పైకళాశాలవారి ఆధ్వర్యమున 21-10-46 వ తేదీన ఆజాద్ హింద్ ఫౌజుడే జరుపబడినది ఈ సమావేశానికి శ్రీమతి పొణకా కనకమ్మగారు అధ్యక్షతవహించారు.

ఆజాద్ హింద్ ఫౌజునుగురించి నేతాజీ సుభాస్ బాబునుగురించి శ్రీమతి అన్నే క్రిష్ణస్వాంగారు మాట్లాడుతూ, ఈరాజకీయ కళాశాల విద్యార్థినులందరూ ఝాన్సీదళ సువారి ఆదర్శాన్ని అనుసరిస్తూ దేశ స్వాతంత్ర్యమునకై ఉత్కృష్టమైన ఆదర్శం కొరకు తమ ప్రాణాల నర్పించడములో వెనుదీయరూపొదని హెచ్చరించారు.

తర్వాతి వి. యల్. శాస్త్రిగారు నేతాజీ ఎంతచక్కటి సైన్యాన్ని నిర్మించగలిగారో విపులంగా వుపన్యసించారు. కె. వి. స్వామిగారు 'లక్ష్మీబాయమ్మగారు' మాట్లాడారు. శ్రీమతులు సరోజినీ, రాజేశ్వరీల గానముతో సభ ముగిసింది ఈక్రింది తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించబడ్డాయి.

(1) భారతజాతీయ స్వాతంత్ర్యస్థాపనకు అమోఘమైన శౌర్యత్యాగములతోను అద్భుతమైన ప్రతిభాశక్తులతోను స్వాతంత్ర్యపోరాటము సాగించి చరిత్రలో సువర్ణమయస్థానము నలంకరించిన నేతాజీ సుభాస్‌బోసును, ఆజాద్ హింద్ ఫౌజు వీరులను ఈ వీరపూజ దినోత్సవముతోజున ఈ కళాశాలవారు అత్యంతముగా ప్రశంసిస్తూ ధన్యవాదాలర్పిస్తున్నారు. ప్రపంచములో ఎక్కడా జరగని రీతిగా మొట్టమొదట సారి భారతజాతికిగౌరవాన్ని అత్యంతంగా పెంపొందించిన ఝాన్సీలక్ష్మి దళము ఏర్పడినందుకూ, వారి అత్యంతధైర్యసాహసాలు చూపినందుకు మిక్కిలి సంతసిస్తున్నారు.

(2) తూర్పు బెంగాలులో ముస్లింలీగు వారు ప్రజలయెడల జరుపుతున్న ఘోరమైన అత్యాచారాలను ఈ సమావేశము వారు తీవ్రముగా నిరసిస్తూ నిమనుష్యత దాల్చిన ఈ దురాగతాలను ఇంతకు అరికట్టనేని గవర్నరును, ప్రధానమంత్రిని, వారి తాబేదారులను తక్షణం అధికార పదవులనుండి తొలగించవలసిందని, అటు తక్షణం చర్యతీసుకొని ప్రజానీకానికి తగిన రక్షణనీయనిచో బ్రిటిషు గవర్నమెంటు ముస్లింలీగు కలసి ఈ తెర వెనక కపటనాటకమంతా బ్రిటిషు గవర్నమెంటుది ముస్లింలీగుదేనని ధృడపడక తప్పదనియు హెచ్చరిస్తున్నారు. ఈ విషయంలో తగిన శ్రద్ధ చర్యతీసుకొనవలెనని జాతీయ ప్రభుత్వ అధ్యక్షుడైన పండిట్ నెహ్రూగారిని ప్రత్యేకించి కోరుచున్నారు.

(3) పండిత నెహ్రూగారిని భారతసోదరులను వజీరుస్థానము పోకుండా నిలిపి పెట్టుటకు విశ్వప్రయత్నముచేసి విఫలులైన కుతంత్ర అధికారుల కపట కుట్రలను ఈ సమావేశమువారు తీవ్రముగాగర్జిస్తూ అఖండముగా విజయయాత్రచేసుకొనివచ్చిన జవహర్‌లాల్ నెహ్రూ ధైర్య, శౌర్య, సాహసాలను సభవారు మిక్కిలి ప్రశంసిస్తున్నారు. అంతర్జాతీయ ప్రాముఖ్యత వహించిన భారతజాతీయ వీరుడు జవహర్‌లాల్ నెహ్రూను ఈవిధంగా ప్రవర్తించడాన్ని ఈ సభవారు ముఖ్యంగా గర్హిస్తున్నారు.

మదరాసు రేడియో

అక్టోబరు 27 ఆదివారము

(వి. యు. యం. 211 మీ) ఉ॥ 7-30 రికార్డులు. 8-0 ఆంగ్లమున వార్తలు. 8-15 యం. కే. త్యాగరాజభాగవతర్ రికార్డులు, 8-30 కన్నడంలో కార్యక్రమం 9-10 మళయాళంలో కార్యక్రమం మ॥ 12-30 రికార్డులు. 1-0 ఏ.ఐ.ఆర్. ఆర్కెస్ట్రా 1-30 ఆంగ్లమున వార్తలు, 1-40 రికార్డులు. 2-15 పిల్లలకై తెలుగులో ప్రసారం. 3-0 లవంగి టాకీ సా॥ 4-30 రికార్డులు. 5-30 యస్. శంకరన్ 6-0 ఆంగ్లమున వార్తలు. 6-20 ఆర్ శ్యామలాదేవి (వీణగాత్రం) 7-0 ఏ. లక్ష్మీనరసు (సితార్) 7-15 కే. యల్. సైగల్ రికార్డులు. రా॥ 7-45 జి. సుబ్బులక్ష్మి 8-15 చదలవాడ సుబ్బయ్య (ఫిడేలు) 9-0 ఆంగ్లమున వార్తలు. 9-40 రికార్డులు.

మదరాసు 2. ఉ॥ 7-10 సు॥ 2-5 సా॥ 7-15 తెలుగులో వార్తలు. సా॥ 6-30 గ్రామీయులకై తెలుగులో ప్రసారం. రా॥ 9-0 ఇ. నాగరాజు 9-40 రాగమాలికా రికార్డులు. 10-0 ఫిలిం రికార్డులు.

తిరుచినాపల్లి

సా॥ 5-0 రా॥ 8-0 వి. యం. రుక్మిణి (మురళి) సా॥ 7-0 రికార్డులు. 8-30 బాలం రామమూర్తి 8-45 రేడియోనాటకం రికార్డులు. 9-45 టి సుబ్రహ్మణ్యదేశికర్.

నోటీసు

మద్రాసు స్మాల్ కాజ్ కోర్టు
దావా నెం. 2849/1946

వాది: ఎల్. కె. కెంగయ్యరాయ మదలియార్
ప్రతివాది: గెడ్డం పిచ్చిరెడ్డి.

కర్చులతో సహా రు. 554-1-6 రాబట్టుకొనుటకు నీమీద వేయబడిన పై దావా స్మాల్ కాజ్ కోర్టు చీఫ్‌జడ్జి యెరుట 31-10-46 తేదీ వాయిదా వేయబడినది. ఆ తేదీన కోర్టుకు నీవు హాజరు కానిచో నీ పరోక్షములో దావా తీర్మానింపబడును.

మెసర్సు రామన్ అండ్ రాఘవన్,
వాది తరపున అడ్వకేట్లు.
బాంబే మ్యూచుయల్ బిల్డింగ్స్,
యెస్ప్లనేడ్, మద్రాసు, 22-10-46.

ప్రకటన

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

ఇపుడు నెం 1,2 కలకత్తా మెయిలులో మద్రాసు – బెజవాడల మధ్య ఆదరముగా నడుచుచున్న 8-వ తరగతి పెట్టె 1946-వ సం॥ అక్టోబరు 25-వ తేదీ సుక్రవారమునుండి సామర్లకోటకు రాసుపోసు నడచును.

ప్రకటన

గౌన్‌ప్లాంటుతో అమర్చబడిన ఆరు సిలిండర్ల 1936 మోడల్ డాడ్జి MDK 335 మోటారులారీ, మచిలీపట్టణము మునిసిపల్ ఆఫీసులో 31-10-46 మధ్యాహ్నము 3 గంటలకు బహిరంగవేలములో అమ్మబడును. పాడదలుచుకున్నవారు, బందరు మునిసిపల్ ఆఫీసులోనున్న లారీని, ఆఫీసు వేళలో చూచి తనిఖీ చేసికొనవచ్చును. వారు రు. 100/-లు డిపాజిట్టు కట్టవలెను. పాటకాట్టివేసిన వెంటనే గెలిచిన పాటదారుడు, మొత్తముపాటలో సగముపైకము వెంటనే చెల్లించి, మిగిలినమొత్తము కొన్నిలు వారు వేలమును ఖాయపరచినట్లు ఆర్డరు వచ్చిన తరువాత చెల్లించవలెను.

కమిషనర్ డెలిగేట్.

ప్రకటన

నాణ్యమైన పండుకొబ్బరికాయలు మేలురకం జీడిపిక్కలు బాహుళ్యంగా దొరకును. సరుకు పూచీగా సరఫరా చేయబడును. ఖాతాదారులకు ప్రత్యేక సదుపాయములు. వివరములకు:

ఉద్దానం కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్,
కంచిలి. (విశాఖపట్నంజిల్లా.)

డెంటానిక్

విషనివారకమగు పండ్లపొడి
నిత్యవాడుకకు శ్రేష్ఠమయినది.

పండ్లను మెరుగుపరచును, చిగుళ్లకు బలమొసగును, నోటినిశుభ్రపరచును, నోరు మంచి వాసనగా నుండును.

BENGAL CHEMICAL
Calcutta ;; Bombay
ఏజంట్లు: ఎఆ. దేశాయి గొండర్ అండ్ కో.
41. బందరువీధి. మద్రాసు.

జోప్కో వారి డి. డి. టి.

(డిక్లోరో - డిఫెనైల్ - ట్రిక్లోరియోథేన్)
పొడరుగాను ద్రావకంగాను యిప్పుడు లభించును.

దోమలు, నల్లులు, ఈగలు, చీమలు, బిమ్మెటలు, తుమ్మరపురుగులు, మొదలైన వాటిని నాశనం చేస్తుంది. ధాన్యాదులకు, కొయ్యకు, మొక్కలకు సంరక్షణగా నుపయోగింపవచ్చును.

వివరములకు:
జోషి పండిట్ అండ్ కో., లి॥
పోస్టు బాక్సు నెం. 68, బరోడా.
ఏజంట్లు:
పి. కె. జాపి అండ్ కో.
పి. టి. మదరాసు.

శక్తినష్టము ప్రాణనష్టము



స్త్రీపురుష సంబంధ చిరకాల వ్యాధులను కుమర్చుటలో సుప్రసిద్ధ సెక్సుస్పెషలిస్టుఅయిన డాక్టరు నారాయణ నారూ హాస్పిటల్ 24, బ్రాడ్వే, జి. టి. మద్రాసునందు సంప్రదించుము.

హాస్పిటలు తెరచియుండుకాలము

మామూలు రోజులలో ఉ॥ 8 మొదలు 12 వరకు, సా॥ 4 మొదలు 7 వరకు. శని, ఆదివారములలో ఉ॥ 8 మొదలు 12 వరకు మాత్రమే.

N. B. చికిత్స రహస్యముగా నుంచబడును. జవాబుకు తపాలాబిళ్లలు పంపుడు. వరిబీజము, మూలశంక వ్యాధులు, శస్త్రచికిత్స లేకుండా వారము రోజులలో పరిహరించబడును.

సైబాల్ CIBOL

కురుపులు, దద్దుర్లు, గజ్జి, మొటిమలు వగైరాలకు శ్రేష్ఠమైన మందు.
డబ్బీఖరీదు 6 అణాలు. అందరు కెమిస్టులవద్దను, జనరల్ మర్చంటు షాపులలోను దొరకును. జాబులు యింగ్లీషులో వ్రాయుడు.
తయారుచేయువారు:
THE SOUTH INDIAN Mfg. CO.,
MADURA.

మలేరియా, ఇన్‌ఫ్లూయంజా, తదితర జ్వరములన్నిటికిని

బాట్లివాలా ఏగ్‌మిక్శ్చర్ మరియు మాత్రలు

వాడుడు. ఇ. ఎం. ఎస్. డాక్టర్లచే శిఫార్సుచేయబడినది. కెమిస్టులవద్దను, వరుసలదుకాణములలోను దొరకును. సోల్ సెల్లింగ్ ఏజంట్లు:—
P. M. PATNI & Co, PRINCESS STREET, BOMBAY, 2. TEL. ADD, LIGATURE.

అమెరికానుంచి ఇప్పుడే వచ్చినవి

ఫౌంటెన్ పెన్ పాళీలు యు. యస్. ఎ. గ్రోసు 1 కి రు. 66/-లు
" " ఛాంపియన్ యు యస్.ఎ. డజన్ 1 కి రు. 40/-లు

ఇతర వివరములకు ఈ క్రిందివారికి వ్రాయండి.

T. R. PUNJABI & CO.,
ఫౌంటెన్ పెన్ అండ్ జనరల్ మర్చంట్సు, ప్రిన్సెస్ వీధి, బొంబాయి. 2.
హెడ్డాఫీసు: కరాచీ టెలిగ్రాం అడ్రసు, "CORRECT" బొంబాయి.

పునరారోగ్యము కావలెనన్న మైలోనువాడుడు

బలహీనులకు, తిరిగి ఆరోగ్యమును పొందుటకు మరియు శరీరపుష్టి కావలసినవారందరకు బలము నిచ్చు ఆహారము. "మైలో"ను మించినది మరేదియు లేదు.

MILO
ఒక బలవర్ధకాహారము
నెస్లేస్ వారి తయారు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St., G. T., Madras.